జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 102 | హైదరాబాద్, జనవరి 30 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## రైతుల హింస దురదృష్టకరం:రామ్‌నాథ్




**న్యూఢిల్లీ,జనవరి 29 (ప్రజా పాలన) :** రిపబ్లిక్ డే నాడు ఢిల్లీలో జరిగిన హింస పట్ల రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ స్పందించారు. ట్రాక్టర్ ర్యాలీ వేళ హింస చోటుచేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రైతు ఉత్పత్తులపై కనీస మద్దతు ధరను తమ ప్రభుత్వం పెంచినట్లు రాష్ట్రపతి వెల్లడించారు. జనవరి 26వ తేదీన జరిగిన ఘటన ఆవేదనకు గురి చేసిందన్నారు. జాతీయ జెండాను, అతి పవిత్రమైన గణతంత్ర దినోత్సవాన్ని అవమానించినట్లు ఆయన చెప్పారు. భావస్వేచ్ఛను కల్పించే రాజ్యాంగమే.. చట్టాలు, ఆంక్షలను పాటించాలని కూడా సూచించినట్లు రాష్ట్రపతి తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఉపయోగపడుతున్నట్లు చెప్పారు. 25 కోట్ల ముద్ర రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. దేశ రైతాంగాన్ని బలోపేతం చేసేందుకు ఆత్మనిర్భర్ భారత్ ఫోకస్ చేసినట్లు చెప్పారు. కొత్త సాగు చట్టాలతో సుమారు 10 కోట్ల మంది రైతులకు లాభపడనున్నట్లు తెలిపారు.కొత్త సాగు చట్టాలు రూపకల్పన చేయకముందు ఉన్న హక్కులు, సదుపాయాలను తగ్గించలేదని రాష్ట్రపతి స్పష్టం చేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన సాగు సంస్కరణలు.. రైతులకు కొత్త అవకాశాలను, హక్కులను కల్పించినట్లు రామ్‌నాథ్ చెప్పారు. చిన్న, మధ్యతరహా రైతుల శ్రేయస్సు కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, రైతులకు తమ అకౌంట్లలోకి నేరుగా నగదు బదిలీ చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద సుమారు 1,13000 కోట్లు బదిలీ చేసినట్లు ఆయన వెల్లడించారు.

## మాక్ అసెంబ్లీలో అద్భుత దృశ్యం

### దేశ చరిత్రలో ఒక ముఖ్యమంత్రిని చట్ట సభలోనే అరెస్ట్ చేయడం:కటికల శివ భాగ్యారావు



**విజయవాడ, జనవరి 29 (ప్రజా పాలన) :** దేశాభివృద్ధి కి బహుజనుల సమస్యలే ప్రధాన ఎజెండాగా రూపుదిద్దుకున్న మాక్ అసెంబ్లీని విజయవాడలో ఘనంగా నిర్వహించారు. పూలే –అంబేద్కర్ రాజ్యాధికార సమితి (అంబేద్కర్ రాజనీతి మూవ్మెంట్) నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు రిప్రజెంటేటివ్ ఎంఎల్ఏలుగా, ప్రత్యేక రిప్రజెంటేటివ్ ఎం.ఎల్.ఏ లుగా, రిప్రజెంటేటివ్ మంత్రులుగా, రిప్రజెంటేటివ్ ఎంఎల్‌సిలుగా సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ గా జె బి రాజు బహుజన, స్పీకర్ గా చైర్మన్ అంబేద్కర్ టీవీ కటికల శివ భాగ్యారావు, ముఖ్యమంత్రి గా గూడూరి సీతామహాలక్ష్మీ మరికొందరు నాయకులు మంత్రులుగా, ప్రతిపక్ష నాయకులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొదట అంబేద్కర్, పూలే,బుద్ధుడి చిత్ర పటాలకు పూల మాలలు వేసి,కరోనాతో మృతి చెందిన వారి కొరకు ఒక నిమిషం మౌనం పాటించి సభను ప్రారంభించారు.

గవర్నర్ ప్రసంగం:
గవర్నర్ జె బి రాజు తన ప్రసంగంలో బహుజనులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గతంలో ప్రభుత్వ ఆదాయాలు పెరిగినా బహుజనుల స్థితిగతులు మారలేదన్నారు. భూస్వాముల ఆదాయం పెరిగిందే తప్ప నిరుపేదల కష్టాలు తీరలేదన్నారు. బడ్జెట్ లో బి సి,ఎస్ సి,ఎస్ టి లకు నిధులు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించి, ఫండ్స్ ను వేరేవాటికి కేటాయిస్తామని అన్నారు.
స్పీకర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపాల్సిందిగా ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతలను కోరారు. ముఖ్యమంత్రి సీతా మహాలక్ష్మి బహుజన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ పూలే అంబేద్కర్ ఆశయ సాధనకు ఇది తొలి మెట్టు అన్నారు, ఆ దిశగా కార్యోన్ముఖుల్ని చేస్తున్న గవర్నర్ కి ధన్యవాదాలు తెలిపారు. ప్రతిపక్ష నాయకులు నర్సింహారావు, రమణలు ధన్యవాదాలు తెలిపిన వారిలో ఉన్నారు. స్పీకర్ మాట్లాడుతూ మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత స్వాతంత్ర్యం వచ్చిన దేశాలతో మన దేశ అభివృద్ధి ని పోల్చారు. ఈ మాక్ అసెంబ్లీ లో నిర్ణయించే తీర్మానాలు నిజమైన ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా ఉండాలన్నారు. ప్రజలకు కావల్సిన బిల్లులను ప్రవేశ పెట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. సభలో మొదటి బిల్లుగా రిప్రజెంటేటివ్ యాక్ట్ బిల్లును ముఖ్యమంత్రి సీతామహాలక్ష్మీ ప్రవేశ పెట్టారు. ఈ దేశంలో రిజర్వేషన్ల వలన దేశం వెనుకబడి పోయిందని చాలా మంది ప్రజలు బాధపడుతున్నారని గ్రహించి , ప్రతి కులానికి సమ న్యాయం జరగాలని ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. మన దేశ జనాభాలో ఉన్న అన్ని కులాల కు సమ న్యాయం చేస్తూ, మీరెంతో మీకంతే అనగా కులాల దామాషా ఆధారంగా రిజర్వేషన్లను కేటాయించ వచ్చని అన్నారు.

మిగతా 2లో..

## యూనివర్శిటీలు చర్యలు తీసుకోవాలి-గవర్నర్



**హైదరాబాద్,జనవరి 29 (ప్రజా పాలన) :** అన్నియూనివర్శిటీల పరిధిలోని కాలేజీలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి పునః ప్రారంభం అవుతున్ననేపథ్యంలో విద్యార్థుల రక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వైస్‌ఛాన్సలర్లకు, రిజిస్ట్రార్లకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సూచించారు.

మిగతా 2లో..



### రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం- పోచారం

కామారెడ్డి: తెలంగాణలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలోని మరే రాష్ట్రంలో అమలుకావడం లేదని చెప్పారు. బాన్సువాడ పట్టణ సమీపంలో మంజీర నదిపై నూతనంగా నిర్మించే చెక్‌డ్యాం నిర్మాణ స్థలాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ సమీపంలో 18కోట్లతో నిర్మించే చెక్‌డ్యాంకు టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. చెక్ డ్యాంల నిర్మాణంతో మంజీర నదిలో 365 రోజులు నీళ్లు నిల్వ ఉంటాయని, భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. వచ్చే 15 రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు కొండపోచమ్మ సాగర్ జలాశయం నుండి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వస్తాయని అన్నారు. ప్రతి నియోజక వర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి పక్ష నాయకులు అవాస్తవాలు మాట్లాడుతున్నారని, ప్రజల్ని తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.

## ప్రత్యేక హోదా అంశాన్ని కూడా కేంద్ర బడ్జెట్‌లో స్థానం కల్పించాలి !




**న్యూఢిల్లీ, జనవరి 29 (ప్రజాపాలన) :** కేంద్ర జల శక్తి శాఖ అధికారులను కలిశానని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన పేర్కొన్నారు. జలశక్తి శాఖ కొత్త కార్యదర్శి పంకజ్ ను కలిసి పోలవరం ప్రాజెక్టు పూర్వాపరాలు వివరించానన్న ఆయన గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాటును వివరించానున్నారు. పునరావాసం, పరిహారం అంశాలపై చర్చించానని, పూర్తిస్థాయిలో ప్రాజెక్టు ఖర్చును కేంద్రం రీయింబర్స్ చేయాలని కోరానని అన్నారు. పౌర విమానయాన శాఖ అధికారులను కలిశామని, కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు విమానాశ్రయంలో కమర్షియల్ రాకపోకల పై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరానని అన్నారు. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్ ని నిన్న కలిశానని, అప్పర్ సీలేరు ప్రాజెక్టు రివర్స్ పంపింగ్

మిగతా 2లో..

## ప్రైవేట్ ట్రైన్స్ కోసం బిడ్స్ ఆహ్వానం



**న్యూఢిల్లీ, జనవరి 29 (ప్రజా పాలన) :** రైల్వే ప్రయాణికులకు తీపికబురు అందింది. కొత్త ట్రైన్స్ అవి కూడా ప్రైవేట్ ట్రైన్స్ అందుబాటులోకి రాబోతున్నాయి. ఆర్థిక సర్వేలో ఈ విషయం వెల్లడైంది. ఈ ఏడాదిలోనే బిడ్స్ ప్రక్రియ పూర్తి కానుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను ఆవిష్కరించారు. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రతిబింబించే ఈ ఎకనమిక్ సర్వేలో పలు కీలక అంశాలు వెల్లడయ్యాయి. ఆర్థిక సర్వే ప్రైవేట్ ట్రైన్స్ అంశాన్ని కూడా ప్రస్తావించింది. ప్రైవేట్ ట్రైన్స్ కోసం బిడ్స్ ఆహ్వానం 2021 మే చివరకు పూర్తవుతుందని తెలిపింది. ప్రైవేట్ ట్రైన్స్ 2023-24 కల్లా అందుబాటులోకి రావొచ్చని ఆర్థిక శాఖ పేర్కొంది. అలాగే ఎయిర్ ట్రావెల్ 2021 ఆర్థిక సంవత్సరం తొలి నాళ్లలలోనే ప్రికోవిడ్ స్థాయికి చేరొచ్చని తెలిపింది. ఫార్మా రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అలాగే ఆర్అండ్‌డీ కోసం అధిక కేటాయింపులు జరపాల్సి ఉందని సూచించింది. డిజిటల్ హెల్త్ మిషన్ పూర్తి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే టెలీమెడిసిన్‌పై ఇన్వెస్ట్ చేయాల్సి ఉందని సూచించింది. అలాగే 2021-22 ఆర్థిక సంవత్సరంలో (2021 ఏప్రిల్ నుంచి

మిగతా 2లో..

## పాలకులకు చిత్తశుద్ధి ఏది??

- అంబేడ్కర్ పేరుతో దళిత బహుజనుల సానుభూతి పొందుతున్న నేతలు.
- 72 ఎళ్ళ స్వాతంత్ర్య భారతంలో అంబెడ్కర్ పేరుతో ఒక్క సంక్షేమ పథకము లేదు.
- పాలకులలోనే కులవివక్షత, పేదోడికి న్యాయం జరిగేదెప్పుడు

**హైదరాబాద్, జనవరి 29 (ప్రజాపాలన) :** కాంగ్రెస్ మొదటి ప్రధాన మంత్రి నెహ్రూ 16 సంవత్సరాలు పరిపా లించినా, అంబెడ్కర్ పేరు మీద ఏ ఒక్క పథకం ప్రకటించలేదు. ఆ తర్వాత లాల్ బహదూర్ శాస్త్రి సంవత్సరంన్నర కాలంలో కూడా అంబెడ్కర్ పేరుమీద ఏ ఒక్క పథకం ప్రకటించలేదు. ఆ తర్వాత నెహ్రూ కుమార్తె ఇందిరా గాంధీ 17 సంవత్సరాలు పరిపాలించి తన తండ్రి పేరుమీద, గాంధీపేరు మీద వేలకొలది పథకాలు, ప్రాజెక్టులు ప్రారంభించింది. అంబెడ్కర్ పేరు మీద ఏమీ చేయలేదు. జనతాపార్టీ 1977-1980 మధ్య మురార్జీ దేశాయ్, చరణ్ సింగ్ పరిపాలించారు. వారు కూడా అంబెడ్కర్ ను మరచి పోయారు. పైన పేర్కొన్న ప్రధానమంత్రులు ఎవ్వరూ కూడా అంబెడ్కర్ కు సముచిత స్థానం ఇవ్వలేదు. వీరెవ్వరూ అంబెడ్కర్ చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్ లో పెట్టలేదు. అంబెడ్కర్ పేరు మీద ఒక పోస్టల్ స్టాంప్ గాని, రుపాయ్ నోటు మీద అంబెడ్కర్ ఫొటో గాని, అంబెడ్కర్ జయంతి రోజున శలవు ప్రకటించంటం గాని చేయలేదు. పై ప్రధానులు హరిజన పధాన్ని కూడా నిషేధం లేదు. వీరందరు అంబెడ్కర్ జయంతి రోజున దండలు వేసి, నాలుగు మాటలు మాట్లాడి వెళ్ళపోయారే తప్ప ,

మిగతా 2లో..

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# బెంగాల్‌లో సీఎం తకరారు

**కోల్ కత్తా, జనవరి 29 (ప్రజాపాలన) :** ఇక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ తన పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించే ఆనవాయితీ లేదు. ఒక్క బీహార్ లోనే నితీష్ కుమార్ ను అక్కడి పరిస్థితులను బట్టి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని పార్టీ నేతల నుంచి డిమాండ్ విన్పిస్తుంది. పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికలకు వెళ్లాలన్నది బీజేపీ వ్యూహంగా ఉంది. అయితే పార్టీ నేతలు మాత్రం ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని కోరుతున్నారు. నిజానికి అక్కడ ముఖ్యమంత్రి అభ్యర్థి కోసం బీజేపీ కేంద్ర నాయకత్వం అన్వేషణ ప్రారంభించింది. ఆర్ఎస్ఎస్, విహెచ్.పి సలహాలను కూడా ఇందుకు స్వీకరిస్తుంది. ఇప్పటికే ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ లు కొన్ని పేర్లను సూచించినట్లు తెలుస్తోంది. ఇందులో మఠాధిపతులతో పాటు కొందరు పార్టీకి తొలి నుంచి కష్టపడుతున్న వారు కూడా ఉన్నారని సమాచారం. అయితే ఎన్నికలు జరిగి గెలిచే స్థానాలు దక్కిన తర్వాతే బీజేపీ కేంద్ర నాయకత్వం కూర్చుని ముఖ్యమంత్రి ఎవరో ప్రకటిస్తుందని చెబుతున్నారు. అయితే ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నుంచి పెద్దయెత్తున నేతలు వచ్చి చేరుతుండటంతో పార్టీలో తొలినుంచి ఉన్నవారికి అభద్రత ఏర్పడింది. తమను కాదని పదవులు వారు ఎగరేసుకుపోతారేమోనన్న భయం పట్టుకుంది. తృణమూల్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారికి, స్థానిక బీజేపీ నేతలకు మధ్య సమన్వయం లేదు. దీంతో ముఖ్యమంత్రి అభ్యర్థి పై పార్టీలో జోరుగా చర్చ జరుగుతుంది. దీనికి తోడు బీజేపీ యువమోర్చా జాతీయ అధ్యక్షుడు సౌమిత్రా ఖాన్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. బెంగాల్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ ఘోష్ ముఖ్యమంత్రి అభ్యర్థి అంటూ ఆయన ప్రకటించడాన్ని తృణమూల్ కాంగ్రెస్ నేతలు తప్పుపడుతున్నారు. ఆయన మమత బెనర్జీకి సరిపడ నేత కాదని పలువురు కామెంట్స్ చేస్తున్నారు. ఎన్నికల తర్వాతనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని మరికొందరు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర నాయకత్వం జోక్యం చేసుకోవడం అనివార్యంగా మారింది. నిజమే బీజేపీకి ఇక్కడ సరైన ముఖ్యమంత్రి అభ్యర్థి లేదన్న విషయం ఆ పార్టీ నేతలే తమ కామెంట్స్ ద్వారా అంగీకరిస్తున్నారు. మరి కేంద్ర నాయకత్వం ఎలాంటి చర్యలకు దిగుతుందో చూడాల్సి ఉంది.

## యూనివర్శిటీలు చర్యలు తీసుకోవాలి-గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)

క్లాసుల నిర్వహణ సమయంలో విద్యార్థుల ఆరోగ్యం, రక్షణతో పాటు మానసిక, పౌష్టిక సంబంధం విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. యూనివర్శిటీల పునః ప్రారంభం నేపథ్యంలో గవర్నర్ శుక్రవారం వర్చువల్ విధానంలో ఆయా యూనివర్శిటీల వైస్‌ఛాన్సలర్లు, రిజిస్ట్రార్‌లతో సమీక్ష నిర్వహించారు. కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన కంటైన్‌మెంట్, నిబంధనలతో ఎదుర్కొన్నదని చెప్పారు. వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిననేపథ్యంలో కళాశాలలు పునః ప్రారంభం అవుతున్నాయని అన్నారు. ఇలాంటి సమయంలో అందరూ జాగరూకతతో వ్యవహరించి విద్యార్థుల రక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్నిరకాల ముందు జాగ్రత్తచర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంగా పరిశుభ్రత, మాస్కులు ధరించడం, సోషల్ డిస్టెన్స్ తో పాటు క్యాంపస్‌లలో హ్యాండ్‌వాష్ సౌకర్యాలు కల్పించాలన్నారు. నాణ్యమైన శానిటైజర్లను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులకు నష్టం జరగకుండా యూనివర్శిటీల పరిధిలోని కాలేజీల్లో ఆన్‌లైన్ క్లాసుల నిర్వహణకు చొరవ తీసుకున్నందుకు వైస్‌చాన్సలర్లను గవర్నర్ అభినందించారు.

## 2021-22లో రెండంకెల వృద్ధి

దిల్లీ: కరోనా కారణంగా అతలాకుతలం అయిన దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకుంటుందని ఆర్థిక సర్వే విశ్వాసం వ్యక్తంచేసింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో వి-షేప్ రికవరీతోహౌ11హౌశాతం జీడీపీ వృద్ధి రేటు నమోదు చేస్తుందని అంచనావేసింది. మార్చి 31తో ముగస్తున్న ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2020-21) వృద్ధిరేటు 7.7 (మైనస్) శాతం మేర క్షీణిస్తుందని పేర్కొంది. 2020-21 సంవత్సరానికి సంబంధించినహౌఆర్థిక సర్వేను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ఇవాశుక్రవారం వేశ పెట్టారు. అనంతరం ముఖ్య ఆర్థిక సలహాదారు డాక్టర్ కేవీ సుబ్రణియన్ మీడియాతో సర్వే వివరాలను వెల్లడించారు.హౌఈ ఆర్థిక సర్వేను కొవిడ్ వారియర్స్‌కు అంకితమిస్తున్నట్లు సుబ్రమణియన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక సర్వేకు సంబంధించిన ప్రత్యేక యాప్‌ను విడుదల చేశారు. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటే మళ్లీ కోలుకుంటుంది గానీ, ప్రజల ప్రాణాలు కోల్పోతే తిరిగి తీసుకురాలేమన్న ఉద్దేశంతో ప్రభుత్వం లాక్‌డౌన్ ప్రకటించినట్లు సర్వే అభిప్రాయపడింది.

ప్రభుత్వం తీసుకొచ్చిన లాక్‌డౌన్ వల్ల 37 లక్షల కేసులు తగ్గించగలిగామని, లక్ష ప్రాణాలను కాపాడగలిగామని సర్వేహౌపేర్కొంది. 500 కేసులు కూడా నమోదు కాకుండానే లాక్‌డౌన్ ప్రకటించిన తొలి దేశమని తెలిపింది.

కరోనా మహమ్మారి వల్ల ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నా.. తగినన్ని ఫారెక్స్ నిల్వలు, తయారీ రంగం నుంచి సానుకూల సంకేతాలు, దృఢమైనహౌకరెంట్ ఖాతాహౌవంటివి వి-షేప్ రికవరీకి దోహదం చేశాయని ఆర్థిక సర్వే అభిప్రాయపడింది.

యూపీ, గుజరాత్, బిహార్ రాష్ట్రాలు కరోనా కేసులు పెరగకుండా జాగ్రత్తగాహౌవ్యవహరించాయి.హౌకేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఎక్కువ మంది ప్రాణాలను కాపాడాయని సర్వే అభిప్రాయపడింది.హౌకేసులు, మరణాలు నివారించడంతో మహారాష్ట్ర విఫలమైంది.

కొవిడ్ సమయంలో కేవలం వ్యవసాయ రంగం మాత్రమే సానుకూల వృద్ధిని నమోదు చేసింది. లాక్‌డౌన్‌లోహౌతయారీ, నిర్మాణ రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టాలను ఆర్థిక సర్వే సమర్థించింది. ఈ చట్టాల వల్ల దీర్ఘకాలంలో చిన్న, మధ్య తరహా రైతుల ఆదాయం పెరుగుతుందని పేర్కొంది. ఎక్కడైనా విక్రయించుకునే స్వేచ్ఛ వల్ల రైతులు తమ ఉత్పత్తులకు అధిక ధర పొందుతారని తెలిపింది. మార్కెట్ యార్డుల్లో గంటలకొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితులు ఉండబోవని పేర్కొంది.

దేశ సార్వభౌమ క్రెడిట్ రేటింగ్ విషయంలో విదేశీ రేటింగ్ సంస్థల వ్యవహారంపై సర్వే అసంతృప్తి వ్యక్తంచేసింది. రేటింగ్ ఏజెన్సీలు పారదర్శకంగా వ్యవహరించాలని అభిప్రాయపడింది. ఆర్థిక వ్యవస్థలకు అనుగుణంగా మదింపు చేసే విధానం ఉండాలని పేర్కొంది.

లిహౌఅందుబాటులో ధరల్లోని ఇల్లు అమ్మకాలు జులై నుంచి పుంజుకున్నాయని సర్వే పేర్కొంది. రియల్ ఎస్టేట్ రంగం కోలుకుందనడానికి ఇదే నిదర్శనమని అభిప్రాయపడింది.

# సర్వేలు సరే... వాస్తవం ఏంటీ

**చెన్నై, జనవరి 29 (ప్రజాపాలన):** తమిళనాడు ఎన్నికలు మరో మూడు నెలల్లో జరగనున్నాయి. అయితే వస్తున్న సర్వేలన్నీ విపక్ష డీఎంకే కు అనుకూలంగా ఉన్నాయి. ఈసారి డీఎంకే ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని తేల్చి చెబుతున్నాయి. తాజాగా ఏబీపీ న్యూస్, సీ ఓటర్ సర్వే సయితం డీఎంకేకే అధికారం దక్కనుందని వెల్లడించింది. గతంలో జరిగిన అన్ని సర్వేలూ డీఎంకేకు అనుకూలంగా చెప్పాయి. గత పార్లమెంటు ఎన్నికల్లోనూ డీఎంకేదే పై చేయి అయింది. ఎటు చూసుకున్నా ప్రస్తుతానికి డీఎంకే కే అధికారానికి దగ్గరగా ఉందన్నది వాస్తవం. రజనీకాంత్ రాజకీయ పార్టీ పెట్టి ఉంటే డీఎంకే దారుణంగా దెబ్బతిని ఉండేది. తటస్థ ఓటర్లు, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లన్నీ రజనీ కాంత్ లాక్కుని వెళ్లేవారు. కానీ రజనీకాంత్ పార్టీ పెట్టకపోవడంతో డీఎంకేకు అనుకూలంగా మారనుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. గత ఎన్నికలలో డీఎంకే కూటమి 39.4 శాతం ఓట్లను సాధించింది. 98 అసెంబ్లీ స్థానాలను దక్కించుకుంది. తమిళనాడులో మొత్తం 234 అసెంబ్లీ స్థానాలుండగా మ్యాజిక్ ఫిగర్ 117. అయితే సీ ఓటర్ సర్వే ప్రకారం ఈసారి డీఎంకే కూటమికి 41.1 శాతం ఓట్లు సాధిస్తుందని, 162 సీట్లు గెలచుకుంటుందని తెలిపింది. కానీ ఆశ్చర్యమైన విషయం ఏంటంటే కమల్ హాసన్ కు చెందిన మక్కల్ నీది మయ్యమ్ పార్టీకి ఈ ఎన్నికల్లో పెద్దగా ఆదరణ లభించదని సర్వేలో తేలింది. కేవలం నాలుగు స్థానాలను గెలుచుకునే అవకాశాలున్నాయని పేర్కొంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న అన్నాడీఎంకే కేవలం 98 స్థానాలకు పరిమితమవుతుందని పేర్కొంది. కానీ ఈ సర్వే ఫలితాలు క్షేత్రస్థాయిలో మాత్రం కన్పించడం లేదు. నిజానికి కమల్ హాసన్ పార్టీ బాగా ప్రభావం చూపే అవకాశాలున్నాయంటున్నారు. అలాగే శశికళకు చెందిన అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చే అవకాశాలున్నాయని లెక్కలు వేస్తున్నారు. మరో వైపు ఆళగిరి కూడా డీఎంకేకు ఇబ్బందిగా మారనున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో సర్వే ఫలితాలు వాస్తవ ఫలితాలు అయ్యే అవకాశాలు లేవంటున్నారు. అయితే ఈ సర్వేలు డీఎంకే కు ఊపిరి పోస్తున్నాయనే చెప్పాలి.

# సౌత్‌లో ఏపీలోనే పెట్రోల్ టాప్

విజయవాడ, జనవరి 29 (ప్రజాపాలన) : జగన్ ప్రభుత్వం ఏడాదికోసారి పథకాల పేరుతో రూ. ఐదు వేలో.. పదివేలో కొన్ని లక్షల కుటుంబాలకు నగదు బదిలీ చేస్తోంది. కానీ వాటికి సంబంధించిన నిధుల కోసం? అన్ని వర్గాల ప్రజలను రోజువారీగా బాదేస్తోంది. అన్నింటితో పాటు.. పెట్రోల్, డీజీల్‌పైనా ఈ బాదుడు ఉంది. కాకపోతే.. వినియోగం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎక్కువ వసూలవుతుందనుకుంటున్నారేమో కానీ? అత్యధిక పన్నులు వసూలు చేసి.. పిండేసుకుంటోంది. రోజువారీగా పెరుగుతున్న ధరలకు తోడు ఈ పన్నులు కూడా పెరగడంతో ప్రజల జేబుకు చిల్లు పడుతోంది. ఏపీ సర్కారు పెట్రోల్‌పై 31 శాతం, డీజిల్‌పై 22.5 శాతం వ్యాట్ విధిస్తున్నారు. పెట్రో ధరలు పెంచే కొద్దీ.. ఈ వ్యాట్ కూడా పెరుగుతుంది. జగన్ సర్కారు వ్యాట్‌తోపాటు పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.4 చొప్పున అదనపు వ్యాట్‌ను వసూలు చేస్తోంది. రోడ్లు బాగోలేవని ప్రజలు మొత్తుకుంటూంటే.. సరే అని రోడ్ డెవలప్‌మెంట్ సెస్ కూడా వడ్డించింది. దీంతో దక్షిణాదిలోనే అత్యధిక ధర ఏపీలో ఉంటుంది. పొరుగున ఉన్న తెలంగాణతో పోలిస్తే ఏపీలో పెట్రోల్ ధర దాదాపుగా నాలుగు రూపాయలు ఎక్కువ. తమిళనాడు, కర్ణాటకతో పోలిస్తే.. దాదాపుగా నాలుగున్నర ఎక్కువ. ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర 93 రూపాయలకు చేరుకుంది. తెలంగాణలో ఇది 88-89 రూపాయల మధ్య ఉంది. ట్యాక్సులు, సెస్సుల రూపంలో ఒక్క లీటర్ పెట్రోల్‌పై రూ.33.50 పైసలు, లీటర్ డీజిల్‌పై రూ.24 వసూలు చేస్తోంది. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని ఏపీ సరిహద్దు ప్రాంతాల్లో పెట్రోల్ బంకులకు గిరాకీ పెరిగింది.



ఏపీలో పెట్రోల్, డీజిల్ కొట్టించుకుంటే ఎంత ఎక్కువ అవుతుందో ఫ్లెక్సీలు కూడా ప్రదర్శిస్తున్నారు.

దాంతో కొంత మంది అటు వైపు వెళ్లి పెట్రోల్ కొట్టించుకొస్తున్నారు. ఏపీ మీదుగా వెళ్లేవాళ్లు? ట్యాంక్ ఫుల్ చేయించుకుని వచ్చి ఏపీ దాటుతున్నారు. కొసమెరుపేమిటంటే? ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో పెట్రోల్ ధరల గురించి చాలా ఆవేశంగా మాట్లాడారు. ప్రజల్ని బాదేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. తర్వతా వివిధ సభల్లోనూ రాగాలు తీస్తూ బాదుడే.. బాదుడు అంటూ విమర్శలు గుప్పించారు. కానీ ఇప్పుడు నిజంగానే? ఆయన పన్నులు వడ్డిస్తూ.. అత్యధిక ధర ఉన్న రాష్ట్రాల్లో ఒకటిగా మార్చారు. త్వరలో వంద దాటే అవకాశం ఉండటంతో.. అధికార పార్టీ మీడియా ఇప్పుడే ప్రజల్ని మానసికంగా ప్రిపేర్ చేస్తోంది. ఇతర రాష్ట్రాల్లో వంద దాటిపోయిందని ప్రచారం చేస్తోంది. పవర్ పేరుతో అమ్మే బ్రాండ్ల పెట్రోల్ రాజస్థాన్‌లో వంద దాటింది. ఏపీలో బ్రాండ్ల కాకుండానే వంద దాటే అవకాశం కనిపిస్తోంది.

### బహ్రెయిన్ లో ఫిబ్రవరి ఒకటి నుండి మళ్ళీ లాక్ డౌన్

హైదరాబాద్(ప్రజాపాలన):గల్ఫ్ రాష్ట్రమైన బహ్రెయిన్ లో కరోనా కేసులు మళ్ళీ అధికమైన కారణంగా ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి మళ్ళీ లాక్ డౌన్ ని విధిస్తున్నట్లు అక్కడి గవర్నమెంట్ తెలిపినట్లు సమాచారం. రెండవ రకం కరోనా విజృంబిస్తున్నట్లు చిన్న దేశమైన బహ్రెయిన్ లో నిన్న ఒక్క రోజే 400కు పైగా కరోనా రెండవ రకం కేసులు నమోదయ్యాయి. ఈ లాక్ డౌన్ ఎప్పటి వరకూ ఉంటుందో ఇంకా ప్రకటించాల్సివుంది.



# మాక్ అసెంబ్లీలో అద్భుత దృశ్యం

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై సుదీర్ఘ చర్చ జరిగిన తర్వాత ఈ బిల్లు ఆమోదం పొందినట్లుగా స్పీకర్ ప్రకటించారు. బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి ఉండవల్లి శ్రీనివాసరావు రెండవ బిల్లును ప్రవేశ పెట్టారు, ఎంబిసి లకు అట్రాసిటీ యాక్ట్ కొరకు బిల్లును ప్రతిపాదించారు. ఆత్మగౌరవం చంపుకొని జీవిస్తున్న సంచార జాతి వారికి ఈ బిల్లు రక్షణ కల్పిస్తుందన్నారు. బీసీ లకు చట్టసభల్లో 50 శాతం కొరకు మరోబిల్లును, బహుజనులకు వృత్తి నైపుణ్యం కొరకు పూలే, అంబేద్కర్ భవనాలు ప్రతీ మండలానికి ఒకటి నెలకొల్పాలన్నది బిల్లు. ఈ బిల్లు కు చంద్రప్రసాద్,రాబర్ట్ అను సభ్యులు మద్దతు పలికారు. ఐతే ఈ బిల్లు ఆమోదం పొందడానికి ముందు నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి, బిల్లులో తప్పులు ఉండడంతో దీనికి ఒక నిజానిర్ధారణ కమిటీని నియమించారు, ఆ కమిటీ బిల్లులో దోషాలున్నా యని నిర్ధారించడంతో ముఖ్యమంత్రి ని అరెస్ట్ చేసి కటకటాల్లోకి నెట్టారు. దీనిపై స్పీకర్ స్పందిస్తూ ప్రజాస్వామ్యంలో ఎంత పెద్ద వారైనా చట్టం ముందు అందరూ సమానమే అన్నది ఈ అరెస్ట్ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.

**ఆర్థిక శాఖ బిల్లులు**

ఆర్థిక శాఖమంత్రి నేరేళ్ల కోటేశ్వరరావు బిల్లు ను ప్రవేశ పెడుతూ ముఖ్యమంత్రి, గవర్నర్, స్పీకర్ కు మాత్రమే తమ ప్రభుత్వం లో ఉచిత సెక్యూరిటీ ఉంటుందన్నారు, మిగతా వారు సెక్యూరిటీ కావాలంటే కొంత మొత్తం లో ప్రభుత్వానికి చెల్లించాలి అన్నారు

**బడ్జెట్ కేటాయింపులు:**

బహుజన బడ్జెట్ లో కేటాయింపులు ఆర్థిక మంత్రి చదివి వినిపించారు.

15 శాతం ఎస్ సి లకు, 8శాతం ఎస్ టి లకు, 27శాతం బి సి లకు, ఆరోగ్యానికి 10 శాతం, 2శాతం రోడ్లు, భవనాలకు, ప్రాజెక్టు లు దీర్ఘకాలంలో నిర్మాణం జరుగుతుంది అన్నారు. వ్యవసాయానికి 8 శాతం మరియు విత్తనాలు, ఎరువుల కు బ్రాండ్ కంపెనీలు మాత్రమే అనుమతి అని నకిలీ అని రుజువైతే తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పన్నుల విషయం లో డిప్యూటీ ఫైనాన్స్ మినిష్టర్ క్రాంతి కుమార్ కొన్ని బిల్లులు ప్రతిపాదించారు. ఇంటర్నెట్ కనెక్టివిటీ కొరకు 3 ఎంబీపీఎస్ వరకు పన్ను రాయితీ ,ఆహార ఉత్పత్తులలో 100గ్రామ్ ల ధర 20 రూపాయల లోపు ఉన్న ఉత్పత్తులపై సుంకాన్ని ఎత్తివేయాలని, ప్రాపర్టీ కొనుగోలులో 800 చదరపు అడుగుల లోపు వారికి పన్ను రాయితీ ఆపై వారికి ఒక శాతం పన్ను విధించారు. సోషల్ వెల్ఫేర్ మంత్రి 4 ఎకరాలు పేదలకు ఉచితం గా ఇవ్వాలని బిల్లును ప్రవేశ పెట్టారు. తరువాత హోమ్ శాఖ, న్యాయ శాఖ మంత్రులు తమ బిల్లులను ప్రవేశ పెట్టగా అడ్మినిస్ట్రేషన్ శాఖా మంత్రి కొత్తగా కులాంతర వివాహాలు చేసుకున్న వారిని సమతా కులంగా పరిగణిస్తూ బిల్లు ను ప్రవేశ పెట్టారు. మొత్తం 27 బిల్లులు సభలో ప్రవేశ పెట్టగా అన్నింటిని సభ్యులు ముక్తకంఠంతో ఆమోదం తెలిపారు. సోషల్ వెల్ఫేర్ మరియు బి.సి మినిస్టర్లు ప్రవేశపెట్టిన బిల్లులలో ఆర్ధిక మంత్రి కేటాయించిన సబ్ ప్లాన్ ఫండ్స్ ను వేరేవాటికి వాడడం తో ప్రతిపక్ష నాయకులు బడ్జెట్ ను సభ ఆమోదించిన తర్వాత మంత్రివర్యులు ఆ నిధులను వేరే కార్యక్రమాలకు దారి మళ్లించి ,ఖర్చు పెట్టటం, సభ నిర్ణయాలను అగౌరపరచడం , సభ్యుల తీర్మానాన్ని తృణీకరించడం తదుపరి దీని మీద కమిటీ లు, న్యాయస్థానాల తీర్పును, ఏవిడెన్స్ లను ఆధారం చెసుకొని స్పీకర్ గారు ముఖ్యమంత్రి గారిని ఒక నిముషంపాటు జైలులో ఉంచాలని ఆదేశించారు. ఇదే విధంగా అధికర పక్ష సభ్యులు మాట్లాడుతూ, సత్సంప్రదయాన్ని గౌరవించి మా ముఖ్య మంత్రి గారు జైలుకు వెళ్లారు. అదే విధంగా ఏ ప్రతి పక్ష నాయకుడైనా గత 70 సంవత్సరాల నుండి నిదుల దారి మళ్లింపునుండి ఎవరు కూడా అడగకపోవటానికి కారణాలను పరిశీలించగా ఈ ప్రతిపక్ష నాయకుడు ముడుపులు తీసుకొని ఈ విషయాలను గత ప్రభుత్వం లో నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ఆ యొక్క ఆధారాలను స్పీకర్ గారికి అందచేయటంలో వాదోపవాదాలు తర్వాత వారిని కూడ జైలు కు పంపించారు. అదేవిధంగా ఒక ప్రతిపక్ష సభ్యుడు అధికార పక్షం లోకి మారడం వల్ల అతన్ని సస్పెండ్ చేయడం జరిగింది సభలో సుదీర్ఘ చర్చల తర్వాత స్పీకరు గారు40 బిల్లును ఆమోదించడం జరిగింది.

## ప్రైవేట్ ట్రైన్స్ కోసం బిడ్స్ ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

2022 మార్చి వరకు) జీడీపీ 11 శాతం మేర పెరిగొచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 7.7 శాతం మేర తగ్గొచ్చని, కానీ తర్వాత వీ షేప్ రికవరీ ఉంటుందని పేర్కొంది. కరోనా వైరస్ ప్రతికూల పరిస్థితుల్లో కూడా వ్యవసాయ రంగంపై ఎలాంటి ప్రభావం పడలేదని, అన్ని రంగాలు చతికిలపడినా కూడా వ్యవసాయ రంగంలో మాత్రం వృద్ధి నమోదైందని వివరించింది. పేదలను పేదరికం నుంచి బయట పడేయడానికి కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా ఆర్థిక వృద్ధిని కొనసాగించాలని తెలిపింది.

## ప్రత్యేక హోదా అంశాన్ని కూడా కేంద్ర బడ్జెట్‌లో స్థానం కల్పించాలి !

(మొదటి పేజీ తరువాయి)


గురించి చర్చించామని అన్నారు. విద్యుత్ ఆదా చేసే ప్రాజెక్ట్ కాబట్టి కేంద్రం నుంచి సహాయం కోరానని, రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య ఉన్న విద్యుత్ పెండింగ్ అంశాలను కూడా కేంద్ర మంత్రితో చర్చించానని ఆయన అన్నారు. స్టేట్ డెవ లప్‌మెంట్స్ రుణాలపై వడ్డీని తగ్గించాలని కోరానన్న ఆయన రాష్ట్రానికి భారం కాకుండా ఎక్కడైతే కేంద్రం నుంచి గ్రాంట్లు వచ్చే అవకాశం ఉందో వాటిని పరిశీలిస్తున్నామని అన్నారు. పాత ఖర్చులు, అప్పులు తగ్గించుకోవాలని కోరుతు న్నామన్న ఆయన కేంద్ర ప్రాయోజిత పథకాలకు ఆలస్యం లేకుండా నిధులు ఇవ్వాలని బడ్జెట్ లో కోరుతున్నామని అన్నారు. ప్రత్యేక హోదా అం శాన్ని కూడా కేంద్ర బడ్జెట్ లో స్థానం కల్పించాలని, ఏపీ పునర్విభజన వల్ల నష్టం జరిగింది కాబట్టి రాష్ట్రానికి సాయం చేయాలని కోరుతున్నామేనియా అన్నారు.

# 45శాతంతో ఫిట్మెంట్ తో పిఆర్సి అమలు చేయాలి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.పాండుగౌడ్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 29 ( ప్రజాపాలన ) : ఇది పే రివిజన్ కమిటీ కాదు, ఇది పే రెడ్యూస్ కమిటీ అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.పాండుగౌడ్ విమర్శించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు భాగంలో ఉ ద్యో, ఉపాధ్యాయులకు సంఘీభావంగా మద్దతుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ..పిఆర్సి పైన బిశ్వాల్ కమిటీ ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీ ఇచ్చిన రిపోర్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వివరించారు. మూడు సంవత్సరాల సమయం తీసుకొని బిశ్వాల్ కమిటీ ఇచ్చిన నివేదికను అధ్వానంగా ఉందని పేర్కొన్నారు. పే రివిజన్ కమిటీ అనేది పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని దానికి అనుగుణంగా పెంచాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వంలో భాగం కాబట్టి వారు కోరుతున్న న్యాయమైన డిమాండ్లను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంటుందని గుర్తు చేశారు. బిశ్వాల్ కమిటీ ఇచ్చిన నివేదికను చూసి ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు నిరాంతపోయారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్ళేవారని అన్నారు. అలాంటి ఉద్యోగులకు తగిన జీతాలు (ధరలకనుగుణంగా) పెంచే బాధ్యత ప్రభుత్వం పైన ఉంటుందని చెప్పారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను ఈ విధంగా అవమానించడం తొలి పీఆర్సీని కమిటీ 7.5 ఫిట్మెంట్ గా రెకమండ్ చేయడం తెలంగాణలోని సమస్త ఉద్యోగులను కించపరచడంగా భావిస్తున్నామని తెలిపారు. పిఆర్సి కమిటీని ముఖ్యమంత్రి పునః పరిశీలించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము. నిరుద్యోగులకు 2018 నుండి ఎన్నికల హామీ నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయల చొప్పున రెండు సంవత్సరాల వరకు 72,000 రూపాయలు వచ్చేలా నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని సూచించారు. ప్రధాన డిమాండ్లతో బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వికారాబాద్ కలెక్టరేట్ ముందు బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం, బిజెవైయం జిల్లా అధ్యక్షుడు విజయ్ రాజు ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు బస్వలింగం, నరోత్తంరెడ్డి, సాయికృష్ణ, మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, కృష్ణ, యాదవ్, అనిల్, రమేష్ అడ్వికెట్, సారా జగన్, సత్యనారాయణరెడ్డి, శివరాజ్ గౌడ్, నరేందర్ రెడ్డి, విజయ్, మల్లేశం, రఘుపతి, ప్రసాద్, సాయి, బిజెపి, బిజేవైయం నాయకులు, కార్య కర్తలు, తదితరుల పాల్గొన్నారు.



## జనవరి 31 న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి:టి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు గుడిగే శ్రీనివాస్ యాదవ్

అమీర్ పేట్(ప్రజాపాలన):జనవరి 31 న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అమీర్ పేట్ డివిజన్ టి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు,వార్డ్ మెంబర్ గుడిగే శ్రీనివాస్ యాదవ్. ఈ మేరకు ఆయన స్థానిక ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ సంధ్యారాణి ని కలిసిపల్స్ పోలియో పంపిణీ కార్యక్రమం గురించి చర్చించారు. పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ప్రభుత్వం నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలను ప్రజలందరూ వినియోగించుకొని పోలియో నిర్మూలనకు అందరూ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో స్థానిక టి ఆర్ ఎస్ కార్యకర్తలందరూ పాలుపంచుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు.

## నేడు టీయూడబ్ల్యూజే డైరీని ఆవిష్కరించనున్న సబితా ఇంద్రారెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 29 ( ప్రజాపాలన ) : శనివారం జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ డైరీని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించనున్నట్లు ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ చారి, శ్రీధర్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు చేవెళ్ళ ఎంపి రంజిత్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు మహేందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డితో పాటు జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్, చేవెళ్ళ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, రోహిత్ రెడ్డి, మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, యాదయ్య లు హాజరవుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా మాజీ మంత్రులు, టియుడబ్ల్యూ జె రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ఆయా పార్టీల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, పలువురు ముఖ్య నేతలు పాల్గొంటున్నట్లు తెలిపారు.

## బడి పరిశుభ్రత.... శానిటేషన్ తో పిచికారి





బాలాపూర్ : ప్రజాపాలన : బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్, బడంగ్ పేట్ గ్రామాలలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి మరియు కార్పొరేషన్ కార్పొరేటర్లు పరిశీలించారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్ర రెడ్డి ఆదేశాల మేరకు ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో (కొవిడ్-19) ముందస్తుగా కరోనా మహమ్మారి వ్యాధి లక్షణాలు పరిస్థితులకు లోనుకాకుండా విద్యార్థి విద్యార్థులు సురక్షితంగా ఉండటానికి తగిన జాగ్రత్తలు శుక్రవారం నాడు బడంగ్ పేట్, బాలాపూర్ పాఠశాలలో శానిటేషన్ చేయించి, పరిసరాలు పరిశుభ్రం చేయించారు. పాఠశాల లోనీ విద్యార్థి తరగతి గదులను కూడా సానిటేషన్ చేయాలని మేయర్ సిబ్బందికి ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది స్పందించి తక్షణమే పాఠశాల ఆవరణ చుట్టూ విద్యార్థి గదులను, ఉపాధ్యాయ గదులను శానిటేషన్ తోని పిచికారి చేశారు. చుట్టుపక్కల చెత్తాచెదారాన్ని లేకుండా పరిశుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేషన్ కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, ఏ.ఈ. బిక్కు నాయక్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, బడంగ్ పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్, సుర్ణగంటి అర్జున్, గౌర రమాదేవి శ్రీనివాస్, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర మహేశ్వరి జైహింద్, లిక్కి మమత కృష్ణ రెడ్డి, భీమిడి జంగా రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బంగారు ప్రభాకర్, బాలాపూర్, బడంగ్ పెట్ పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బస్ డిపోను సందర్శించించిన టీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్



టి ఎస్ ఆర్ టి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ పీవీ మునిశేఖర్ గారు మధిర డిపో ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజినల్ మేనేజర్ శ్రీ సోలోమన్ గారు పాల్గొన్నారు. ఆర్టీసీ స్థితిగతుల నుంచి ఈడీ గారు సవివరంగా తెలియజేసినారు. ఆర్టీసీ కార్మికుల బాధ్యత లను తిరిగి గుర్తు చేసుకుని ఆర్టీసీకి పూర్వవైభవం తీసుకు వస్తారని ఆశిస్తున్నట్లు తన ప్రసంగం ద్వారా కార్మికులను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీ జి వి ఎస్ నారాయణ గారు, సూపర్వైజర్లు, గ్యారేజి కార్మికులు, కండక్టర్లు డ్రైవర్లు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నారాయణరెడ్డి**


మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 29, ప్రజాపాలన :ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపడుతున్న నేపథ్యంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగులకు పోలీసు కానిస్టేబుల్ / సబ్ ఇన్స్ పెక్టర్, ఉపాధ్యాయ, గ్రూప్-2 తదితర పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 4 కేంద్రాల ద్వారా 300 మందికి రెసిడెన్షియల్ పద్ధతిలో 60 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి నారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ ద్వారా ఎంపికైన గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణతో పాటు భోజన, నివాస వసతులు, నోట్ బుక్స్, రిఫరల్ బుక్స్, పాకెట్ మనీ, పోలీసు అభ్యర్థులకు గ్రౌండ్ కోచింగ్ కు గాను ట్రాక్ సూట్, స్పోర్ట్స్ షూల్ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు %ర్బుఎఎఆతీఎశ్రీవ.ఎస్త్రస్త్ర.ఉ్రశీజ.అఅ% వెబ్ సైట్ ద్వారా ఫిబ్రవరి 2వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ తేదీలు త్వరలో ప్రకటించడం జరుగుతుందని, వివరాలకు జిల్లా కేంద్రంలోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో పని దినములలో ఉదయం 10.30 గం౹౹ల నుండి సాయంత్రం 5 గం౹౹ల లోపు సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కోటమర్పల్లిలో రామ మందిర నిర్మాణ నిధి సేకరణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 29 ( ప్రజాపాలన ) : ఎక్కడ దైవ భక్తి ఉంటుందో అక్కడ సమైక్యతాభావం వెల్లివిరుస్తుంది. ఎక్కడ ఆధ్యాత్మిక చింతన ఉంటుందో అక్కడ సంస్కృతీ సాంప్రదాయాలు విరాజిల్లుతాయి. ఎక్కడ సాంప్రదాయాలు కొనసాగుతాయో అక్కడ ప్రశాంత వాతావరణం ఏర్పడుతుంది. ఆధ్యాత్మిక చింతన, భక్తి భావంతో దైవ పూజ చేసుకునేందుకు వందల సంవత్సరాల పోరాట ఫలితమే అతి త్వరలో సిద్ధించనున్నది. అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి ప్రతి భారతీయ పౌరుడు తన శక్తి కొలది ధన సహాయం చేస్తున్నారు. ఐకమత్యంతో అనురాగంతో ఏ కార్యం చేపట్టినా అది కలకాలం నిలుస్తుంది. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలానికి చెందిన చెందిన కోటమర్పల్లి గ్రామస్థులు శుక్రవారం తమకు తోచినంత ధన రూపేణ సహాయం రామ మందిర నిర్మాణానికి నిధులు సేకరించి ఉడతా భక్తిని చాటుకున్నారు. రామ మందిర నిర్మాణం నిధి సేకరణలో భాగంగా హనుమాన్ మందిర్లో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటమర్పల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య, నాగిరెడ్డి, రఘుపతి రెడ్డి, కరసేవక్ రాములు, జైహింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీశైలం, డి.కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ గౌడ్, సంతోష్ రెడ్డి, అఖిల్ గుప్త, కె.నర్సింలు, వెంకటరెడ్డి, చెంద్రశేఖర్ రెడ్డి బుచ్చి రెడ్డి, జె.క్రిష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళం



బాలాపూర్: ప్రజాపాలన : బాలాపూర్ మండలం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో ఉన్న నివాసి అయినటువంటి పి .ఎస్. ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో పన్నాల కృష్ణారెడ్డి తనయుడు పన్నాల శ్రీకాంత్ రెడ్డి సతీ సమేతంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి నిత్యఅన్నదానం టెస్ట్ కు తన వంతుగా విరాళం అందజేశారు. శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రోజు జరిగే నిత్య అన్నదానానికి పదిలక్షల పదకొండు రూపాయలను విరాళంగా (10,00,011) చెక్కు ను ఆలయ కమిటీ పండితులకు తమ భక్తితో చాటుకున్నారు. పీ. ఎస్ .ఆర్. ట్రస్ట్ పన్నాల శ్రీకాంత్ రెడ్డి, సతీమణి శృతి, కుమారుడు పన్నాల కిరణ్ రెడ్డి, పన్నాల వసుమతి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి హుండీ లెక్కింపు



సారంగాపూర్, జనవరి 29 (ప్రజాపాలన): సారంగాపూర్ మండలం పెంబట్ల కోనపూర్ శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు శుక్రవారం రోజున చేశారు. హుండీ ద్వారా మొత్తం ఆదాయము 10,73,206 సమకూర్చినది. 1) టెంకాయ బెల్లం పూజ సామాగ్రికి 5,05,000 2) కొబ్బరి ముక్కల సేకరణకు 1,20,000 3)తల నీలాలు సేకరణకు 1,45,000 వెలముల ద్వారా వచ్చినట్లు ఈవో కాంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు రవికిషన్ పర్యవేక్షణలో ఆలయ చైర్మన్ పోరండ్ల శంకరయ్య ఎంపీపీ కోల జమున శ్రీనివాస్ మూడుగ్రామాల సర్పంచులు బొడ్డుపల్లి రాజన్న ఆకుల జమున పల్లికొండ రమేష్ ఆంధ్రాబ్యాంక్ సిబ్బంది దిశ కమిటీ మెంబర్ ఎండబెట్ల వరుణ్ గ్రామ ప్రజలు సారంగాపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ ఆలయ సిబ్బంది రజనీకాంత్ రవి సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్గటూర్ లో పోలియో చుక్కల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్, డాక్టర్ కిరణ్ కుమార్**



వెల్గటూర్, జనవరి 29 (ప్రజాపాలన): వెల్గటూర్ మండలం లో పోలియో చుక్కల నిర్వహణ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్గటూర్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్, అంబారీ పెట ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ తెలియజేశారు. ఆదివారం రోజున ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వరకు పోలియో చుక్కలు నిర్వహణ ఉంటుందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలియో చుక్కలు వేసుకోవడానికి అర్హత అప్పుడే పుట్టిన శిశువు నుండి 5సంవత్సరాలు నిండిన పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. వెల్గటూర్ మండలములోని అన్ని గ్రామపంచాయతి కార్యాలయములోమరియు అంగన్వాడీ కేంద్రాల్లో వేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు. ఆదివారం రోజు పోలియో చుక్కలు ఎవరికైనా వేయించుకుంటే మరుసటి రోజు ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు సోమవారం మరియు మంగళవారం మొదటిరోజు పోలియో చుక్కలు వేయించుకోని వారికి వేస్తారు ఆయన తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెల్గటూర్, అంబారుపేట పరిధిలో 5270 ఐదు సంవత్సరాల లోపు పిల్లలున్నారు. వీరి సౌకర్యార్థం33 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అదేవిధంగా 4 రూట్ సూపర్వైజర్ ల్లు, 3 మొబైల్ పోలియో కేంద్రాం,16 ఆరోగ్య కార్యకర్తలు నిర్వహణ సిబ్బంది, 51 ఆశా వర్కర్లు, 34 అంగన్వాడీ ఉపాధ్యాయులు,22 వాలంటరీ కార్యకర్తలను వెల్గటూర్, అంబారుపేట హ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పోలియో చుక్కల నిర్వహణకు ఏర్పాటు చేసినట్లు డాక్టర్ రమేశ్, కిరణ్ కుమారులు తెలియజేశారు.

## చదువే ఓ ఐశ్వర్యం: పద్మశాలి ప్రొఫెషనల్స్

హైదరాబాద్: చదువు ఓ వెలకట్ట లేని ఐశ్వర్యం అని ఎన్ని కష్ట నష్టాలు ఎదురైనా.. ఉన్నత విద్య కోసం తమ ప్రయత్నం మానకూడదు అని తెలంగాణ పద్మశాలి అఫిషియల్స్ , ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (టీ పో పా) పేర్కొంది. శుక్రవారం నాడు యాదగిరి గుట్ట కు చెందిన చింతకింది ఐశ్వర్య కు 25000 మొత్తాన్ని బ్యాంకు ఖాతాకు అందించారు. ఈ సందర్భంగా టీ పో పా రాష్ట్ర అధ్యక్షులు, గందూరి వెంకట్, ప్రధాన కార్యదర్శి సామల సహదేవ్, సహాధ్యక్షులు సిరందాస్ శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి మాచన రఘునందన్ లు ఓ ప్రకటన విడుదల చేశారు. చేనేత కుటుంబాలకు చెందిన విద్యార్థుల కు ప్రతిభాధార ప్రోత్సాహన్ని టీ పో పా అందిస్తోందని. అందుకు సహృదయం తో స్పందించి ఎందరో దాతలు ఉదాత్తంగా విద్యా జ్యోతి కి అండగా నిలుస్తున్నారనీ హర్షం వ్యక్తం చేశారు.ప్రతిభ గలిగి , ఆర్థిక సమస్యల తో ఉన్నత విద్య ను ఆపవద్దని సూచించారు. వినయం, విధేయత, విజ్ఞానం, కేవలం ఉన్నత విద్య ద్వారా మాత్రమే సాధ్యమని వివారించారు. మహబూబ్ నగర్ కు చెందిన వైద్య విద్యార్థి తిరందాస్ మైత్రేయకు సావెరీన్ సంస్థల అధిపతి లాప్ టాప్ అందజేయగా టీ పో పా విద్యా జ్యోతి తో ఆర్థిక సాయం చేసింది .

## విద్యాశాఖ మంత్రి సభిత ఇంద్రారెడ్డికి వినతిపత్రం-సామాజిక వెత్త మోతే నరేష్



వెల్గటూర్ జనవరి 29 (ప్రజాపాలన): విద్యా విధానంలో నూతన మార్పు రావాలని కోరుతూ హైదరాబాదులో విద్య శాఖ మంత్రి సభిత ఇంద్రారెడ్డిని శుక్రవారం రోజు సామాజికవేత్త మోతే నరేష్ వినతి పత్రం సమర్పించారు. విద్యా విధానంలో మార్పు రాకపోతే పేద మధ్యతరగతి ప్రజలకు విద్య దూరమవుతుంది అని మంత్రి కీ వివరించారు. గ్రామంలో ఉన్న పాఠశాలలు మూతబడి పోతున్నాయి కాబట్టి విద్య అందరికీ ఉండాలని మంత్రిని కోరారు. అదేవిధంగా ప్రతి మండలానికి ఇంటర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఉండాలని మంత్రిని కోరారు.ప్రైవేట్ స్కూల్లో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. పేద వారికి విద్య దూరమవుతుందిని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని విద్యాశాఖ మంత్రి ని ఆయన కోరారు.

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 30, జనవరి 2020

## అమెరికా వ్యూహానికి భారతే కేంద్రం

ఇండో పసిఫిక్ విధానానికి సంబంధించిన రహస్య పత్రాన్ని అమెరికా అధ్యక్షుడి జాతీయ భద్రతా సలహాదారు రాబర్ట్ ఓ బ్రియెన్ విడుదల చేశారు. ఇది అమెరికా చట్టసభలపై జంతు చర్మాలు ధరించినవారు భారీ ఎత్తున నిరసనకు దిగడానికి ఒక రోజు ముందు జరిగింది. ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనాకు వ్యతిరేకంగా అమెరికా తన ప్రాబల్యాన్ని కాపాడుకోచూస్తున్నదనేది ఈ డాక్యుమెంట్‌లోని సారాంశం. 'అమెరికా- ఇండో పసిఫిక్ వ్యూహాత్మక విధానం' అనే ఈ రహస్య డాక్యుమెంట్ 2018లో రూపొందింది. సాధారణంగానైతే ఇలాంటి రహస్య డాక్యుమెంట్లను 25 ఏండ్ల తర్వాతనే బయట పెడతారు. కానీ మూడేండ్లలోనే బయట పెట్టడంలోని ఆంతర్యమేమిటి? బైడెన్ అధికారం చేపట్టిన తర్వాత భారత్‌కు సంబంధించి లేదా మొత్తం ఇండో పసిఫిక్ విషయమై విధానపరమైన మార్పులుచేయకుండా నిరోధించడానికి ఈ పత్రాన్ని బయటపెట్టి ఉంటారు. నిజానికి అమెరికా ఇండో పసిఫిక్ వ్యూహానికి సంబంధించి అమెరికా రూపొందించుకున్న 'జాతీయ భద్రతా వ్యూహం 2017' కీలకమైనది. కానీ ఇప్పుడు బయట పడిన డాక్యుమెంట్ మరింత విస్తృతి కలిగినది. 2017 నాటి వ్యూహ పత్రంలో చైనా ప్రస్తావన 33 సార్లు ఉన్నప్పటికీ, అది అమెరికా ప్రయోజనాలకు ప్రమాదకరమని ఎక్కడా లేదు. కానీ తాజా డాక్యుమెంట్ చైనా ప్రమాదాన్ని స్పష్టంగా సూచిస్తున్నది. డాక్యుమెంట్ మొత్తంలో అత్యంత సంచలనాత్మక విషయం ఏమంటే.. అమెరికా బృహత్ వ్యూహం లో భారత దేశానిదే కేంద్ర పాత్ర కావడం. '2017 నాటి జాతీయ భద్రతా వ్యూహం'లో భారత్ ప్రస్తావన మూడు సార్లు మాత్రమే- అదీ పాకిస్థాన్‌తో కలిపి ఉన్నది. కానీ తాజా డాక్యుమెంట్‌లో భారత్ విషయమై ఒక అధ్యాయమే ఉన్నది. ఇందులో పాకిస్థాన్ ప్రస్తావనే లేదు. ఆస్ట్రేలియా, జపాన్, భారత్‌తో చతుర్భుజ కూటమి ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కూడా అందులో ఉన్నది. ఆ తర్వాత ఈ దిశగా అడుగులు పడ్డాయి. ఈ దేశాల మధ్య సహకారం పెం పొందాలని పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ఈ నాలు గు దేశాల మధ్య మూడు కీలక ఒప్పందాలు కుదిరాయి. అమెరికా తమ విదేశాంగ శాఖలో ఇండో పసిఫిక్, ఓషియానా విభాగాలను ఏర్పాటు చేయాలని కూడా ఉన్నది. భారత్, జపాన్, ఆస్ట్రేలియా దేశాల ఉమ్మడి సైనిక విన్యాసాలు సాగాలని కూడా డాక్యుమెంట్ సూచిస్తున్నది. చైనా ప్రాబల్యాన్ని తట్టుకోవడానికి, భారత్ బలంగా ఉండి భావసారూప్యం ఉన్న దేశాలతో (జపాన్, ఆస్ట్రేలియాతో) సహకరించుకోవాలని డాక్యుమెంట్ నిర్దేశిస్తున్నది. చైనాను హెచ్చరించడానికే ఈ డాక్యుమెంట్‌ను బయట పెట్టారా అనే అనుమానం కలుగుతున్నది. భారత సరిహద్దులో లధఖ్ దగ్గర చైనా దాడులు సాగిస్తున్న నేపథ్యంలో ఈ డాక్యుమెంట్ విడుదల కావడం గమనార్హం. ఖండాంతర సవాళ్లను ఎదుర్కొనడానికి భారత్‌కు అమెరికా మద్దతు ఇస్తుందని వివరంగా ఉన్నది. దౌత్య, సైనిక, గూఢచర్యపరమైన తోడ్పాటును కూడా అమెరికా అందిస్తుందనేది గమనార్హం. డాక్యుమెంట్‌లో పేర్కొన్న అంశాలు వాస్తవ రూపం దాల్చాలంటే, భారత్, అమెరికా తమ శక్తి సామర్థ్యాలను మరింత కూడగట్టుకోవాల్సి ఉంటుంది. చైనా ఈ స్థాయిలో భారత్‌ను దెబ్బకొడుతుందనేది ఊహించని విషయం. భారత సరిహద్దులోని గాల్వన్ ఘటన సైనిక, దౌత్య, గూఢచర్యపరమైన వైఫల్యం కాదు. పరిస్థితిని అంచనావేయడంలో పొరపాటు జరిగింది. ఇప్పటికైనా రెండు దేశాల నిష్ణాతులు చర్చించుకొని పరస్పర సహకారాన్ని పెంచుకోవాలి. డాక్యుమెంట్‌లో ఒక తేడా స్పష్టంగా కనబడుతున్నది. భారత్ ద్వారానే భద్రత సాధ్యమనేది గుర్తిస్తూనే, మాల్దీవ్స్, బంగ్లాదేశ్, శ్రీలంక స్థోమతను బలోపేతం చేయాలని కూడా సూచించింది. ఈ డాక్యుమెంట్ రూపకల్పన తర్వాత మాల్దీవ్స్‌తో రక్షణ ఒప్పందంపై అమెరికా సంతకం చేసింది. బంగ్లాదేశ్‌కు రక్షణ పరికరాలు సరఫరా చేయడానికి ఒప్పం దం కుదిరింది. దీనిలో భాగంగా హైదరాబాద్‌లో తయారైన అపాచి హెలికాప్టర్లు కూడా శ్రీలంకకు సరఫరా కావచ్చు. అంటే అమెరికా, భారత్, శ్రీలంక కూటమి చైనాను కట్టడి చేయవచ్చు. ఇప్పటికే శ్రీలంకతో అమెరికా పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ప్రాంతంలో రష్యా పాత్ర పెద్దగా ఉండదని అమెరికా డాక్యుమెంట్‌లో ఉన్నది. అంటే చైనాకు వ్యతిరేకంగా భారత్, ఆస్ట్రేలియా, జపాన్‌తో అమెరికా ఏర్పాటు చేస్తున్న చతుర్భుజ కూటమిలో భవిష్యత్తులో రష్యాను చేర్చుకోవచ్చు. అమెరికాకు, రష్యాకు మధ్య వారధిగా భారత్ మారవచ్చు. ఇదొక పెద్ద అంశంగా కనిపిస్తున్నప్పటికీ తర్కబద్ధంగా ఆలోచిస్తే సాధ్యమవుతుందనిపిస్తుంది. అమెరికా డాక్యుమెంట్‌ను చైనా తూర్పారబట్టింది. ఈ డాక్యుమెంట్ చరిత్ర చెత్తబుట్టలోనిదని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి జావో లిజియన్ విమర్శించాడు. తమ దేశానికి వ్యతిరేకంగా అమెరికా ముఠా కడుతున్నదని ఆగ్రహించారు. తమను తాము రక్షించుకోవడమే తమ రక్షణ విధానమని అన్నారు. చైనా ప్రకటన ఆత్మవంచనా లేక మోసపూరితమైనదా అనేది తెలియదు. ఎవరికి లబ్ధి చేకూరని ప్రచ్ఛన్న యుద్ధ విధానాలను మానుకోవాలన్న చైనా సూచన అమెరికా, యూరప్ దేశాలలోని నిరాశగా ఉన్న వ్యాపార సంస్థలకు చేరవలసి ఉన్నది. అమెరికా డాక్యుమెంట్ వాస్తవికతను ప్రతిబింబిస్తున్నది. చైనా బలమైనదిగా అవతరించి అమెరికాను ఎక్కడో ఒక దగ్గర సవాలు చేయడం ఖాయం. దానిని కట్టడి చేసే దేశం ఏదైనా ఉంది అంటే అది భారత్ మాత్రమే. బైడెన్ ప్రభుత్వం ఈ అంశాన్ని ఉపయోగించుకొనేందుకే ఈ డాక్యుమెంట్‌ను బయట పెట్టవలసి వచ్చింది.

# నడయాడుతున్న స్వరార్ణవం

'నాద సుధార్ణవ అన్నవరపు రామస్వామి నాకు సహాధ్యాయి. వాయులీనంలో లీనమై సునాదాన్ని వశీకరణ చేసుకున్న ధీశాలి. తనను తానెరిగిన ఆధ్యాత్మికుడు, అందరికీ అసూయ గల్గించే అసహాయశూరుడు. కులమతాల కతీతుడు. సర్వజన శ్రేయోభిలాషి. తననూ, తన ప్రతిభను, తన సంపత్తినీ సర్వం తన సద్గురువుకు మనసారా అర్పించే త్యాగి. త్యాగరాజ సంగీత వంశీయుడు'. **మంగళంపల్లి బాలమురళీకృష్ణ**



'సద్గురువు మద్గురుని అనగా నిను శ్రుతి జేసితి గొంతెత్తి పాడు నా వాయులీనమా! గళమెత్తి స్వరహేల నాట్యమాడుమా!' అంటూ వాయులీనాన్ని పసి పాపలా ఒడిలో ఉంచుకుని, దానిని కాసేపు లాలిస్తూ, మరి కాసేపు ఉరకలెత్తిస్తూ, ప్రతి స్వరచాలనంలో, శ్రవణంలో పరవశిస్తూ పలికించే తీరు గమనిస్తే ఆయన దానితో రహస్య సంభాషణ చేస్తున్నారా అనిపిస్తుంది. ఆయన చేతిలో వాయులీనం పోయే హొయలులో పాట వినిపిస్తుంది. స్వరం కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది. ఆ మాంత్రికుడే 'నాదసుధార్ణవ' అన్నవరపు రామస్వామి. ఈ వాయులీన విద్వన్మణి వేళ్ళ కొనల లాలనకు వాయులీన తంత్రులు స్వరార్ణవ బిందువులు చిందిస్తుంటే, ధాతుమాతువులు జలపాతంలా జాలువారే అలౌకిక స్థితి రసికజనులకు అనుభవైకవేద్యం. సప్తస్వరాల సాక్షిగా, త్రికరణశుద్ధిగా రామస్వామి తన గురువైన 'గాయక సార్వభౌమ' కీర్తిశేషులు పారుపల్లి రామకృష్ణయ్యగారి నుంచి పుణికిపుచ్చుకున్న బాణీకి స్వరవారసులు. గురుమార్గాన్ని అనుసరించడంలో మచ్చలేని అన్నవరపువారి వినయం స్వరజీవనాన్ని అభిలషించే వారికి అక్షరాలా అనుసరణీయం.

1926 ఆగస్టు 7వ తేదీన అన్నవరపు పెద్దయ్య, శ్రీమతి లక్ష్మీదేవిల స్వరాల పంటగా జన్మించిన అన్నవరపు రామస్వామి 13 ఏళ్ళ పసి వయసులోనే అంటే 1939 నాటికే ప్రముఖ వాయులీన వాద్యకళాకారునిగా వెలుగులోకి వచ్చారు. స్వరతారలు తళుకుమనే వినీలాకాశంలో ఆయన గత 82 ఏళ్ళుగా రసికజనులను అలరిస్తూ ధృవతారగా నిలిచారు. సంగీత కుటుంబంలో జన్మించిన రామస్వామి తమ అన్నగారైన అన్నవరపు గోపాలం ప్రేరణతో సంగీతాభ్యాసం ప్రారంభించారు. మాగంటి జగన్నాథం చౌదరి దగ్గర తొలిసారి సప్తస్వరాలతో స్వరం సరిచేసుకుని, ఆ తర్వాత పారుపల్లివారి దగ్గర స్వరాభ్యాసానికి ఉపక్రమించారు. 'ఆయవారం దొరకనపుడు కడుపులో కాళ్ళు పెట్టుకుని పడుకున్నా ఏనాడూ పాఠం మానలేదు. ఆ పట్టుదల, పారుపల్లివారి శిక్షణే అక్షరం ముక్క రాని నా జీవితం సుఖంగా వెళ్ళదీయడానికి కారణభూతమయ్యాయి' అని రామస్వామి ఎంతో ఆర్ద్రంగా తమ జ్ఞాపకాల పుటల్లోకి వెళ్ళి గుర్తు చేసుకుంటారు. 1948 నవంబరులో విజయవాడలో పారుపల్లి తీవ్ర ప్రయత్నాల అనంతరం ఆరంభమైన ఆకాశవాణి కేంద్రం ప్రారంభోత్సవానికి ఆరు రోజులముందు రామస్వామి నిలయవిద్వాంసులుగా నియమితులయ్యారు. 'పారుపల్లివారు విద్యనిచ్చారు. ఆకాశవాణి ఉద్యోగమిప్పించి అన్నం పెట్టింది.' అని రామస్వామి తమ గురువును చెమ్మగిల్లిన కళ్ళతో గుర్తు చేసుకుంటారు. ఆకాశవాణిలో 38 ఏళ్ళ సుదీర్ఘ కాలం స్వరసేవలందించి 1986లో రామస్వామి ఎంతో సంతృప్తిగా పదవీవిరమణ చేశారు. 'గత 50 ఏళ్ళకు పైగా తీగ సాగిన మా స్వరానుబంధంలో రామస్వామిగారు నాకు పది వేల కార్యక్రమాలకు పైగా వాద్యసహకారాన్నందించారు' అని మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఒక సందర్భంలో సభాముఖంగా వెల్లడించారు. కర్ణాటక సంగీతంలో ఉద్దండులైన అరియకుడి రామానుజ అయ్యర్, సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్, జి.ఎన్.బి., నేదునూరి కృష్ణమూర్తి, ఎమ్మెస్ సుబ్బులక్ష్మి, ఓలేటి వెంకటేశ్వర్లు, మహారాజపురం సంతానం, విశ్వనాథ అయ్యర్ తదితరులు ఎందరికో వాయులీన సహకారాన్నందించిన ఘనపాఠీ అన్నవరపు రామస్వామి. హిందూస్తానీ సంగీత రంగంలో సైతం సుప్రసిద్ధులైన వినాయకరావు పట్వర్ధన్, భీంసేన్ జోషి, సరస్వతి రానె, గంగూబాయ్ హంగల్, హీరాబాయ్ బరోడేకర్ తదితర ప్రసిద్ధ విద్వాంసులకు వాద్యసహకారమందించారు. పారుపల్లి తర్వాత స్వరప్రపంచానికి ఎందరో గాయకులు, గాయనీమణులు, వాయులీన, వీణ, వేణువు, క్లారినెట్ వాద్య కళాకారులను అందించిన ఘనత రామస్వామిగారిదే. ఆయన బోధించే తీరు ఎంతో విశిష్టంగా ఉంటుంది. శిష్యుల గాత్రధర్మానికి అనువైన సంగతులు ఉన్న రచనలను ఎన్నుకుని నేర్పేవారు. ఎన్నో ఏళ్ళుగా రామస్వామి విజయవాడలోని తమ స్వగృహంలో ఆసక్తి గలవారికి ఉచితంగా, గురుకుల పద్ధతిలో, తమ గురుమార్గాన్ని అనుసరిస్తూ సంగీత శిక్షణనిస్తున్నారు. రామస్వామి అందుకున్న బిరుదులు, సత్కారాలు, సన్మానాల జాబితా అనంతం. బిరుదులకు అతీతమైన ప్రతిభ, శేముషి వారి సొంతం. స్వరభారతి అనుగ్రహం. దేశంలోని వివిధ సంగీతసభలు, సాంస్కృతిక సంస్థలు ఆయనను బిరుదులతో ముంచెత్తాయి. 'నాద సుధార్ణవ, వాయులీన కళా కౌముది, వాద్యరత్న, వాయులీన వాద్యవిద్యా విశారద, కళాసరస్వతి, కళాభారతి, సంగీతరత్న' ఆయన అందుకున్న బిరుదులలో కొన్ని. వివిధ ప్రతిష్ఠాత్మక సంస్థలలో, విశ్వవిద్యాలయాల్లో ఆయన సభ్యులుగా, సలహాదారులుగా ఉన్నారు. 'ఏ విద్య అయినా పుష్కరం నేర్చుకోవాలి. గీతం, వర్ణంలోనే సంగీతం ఉంది. నిరంతర కృషి చేయాలి. మౌలిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి'- ఇది, స్వరాన్ని వశం చేసుకుని, స్వరాశ్వాలపై స్వారీ చేయాలనుకునే యువ సంగీత కళాకారులకు రామస్వామి ఇచ్చిన విలువైన సలహా. 'నాద సుధార్ణవ' అన్నవరపు రామస్వామి నాకు సహాధ్యాయి. ప్రియతమ సోదరుడు. ఇంచుమించు అయిదు దశాబ్దాల మిత్రుడు, వ్యక్తిగా నేను గౌరవించే ఆప్తుడు. రామునికి గల గుణ సంపత్తి గలిగిన సంపన్నుడు. వాయులీనంలో లీనమై సునాదాన్ని వశీకరణ చేసుకున్న ధీశాలి. సద్గురు కటాక్షాన్ని నమ్మిన బంటుగా, వాయుపుత్రుడు గురుభక్తితో సాధించలేనిది లేదని నిరూపించిన మార్గదర్శి. అజాతశత్రువు. శిష్యుల పురోభివృద్ధి కాంక్షించే సద్గురువు. తను ఎవరికి పక్క వాయిద్యం వాయించినా తను లొంగి, ముఖ్యగాయకునికి అండగా నిల్చి రక్తిని కలిగించే అనురాగ స్వభావి. నాద సుధార్ణవుడు, పండిన పండితుడు, తనను తానెరిగిన ఆధ్యాత్మికుడు, అందరికీ అసూయ గల్గించే అసహాయశూరుడు. కులమతాల కతీతుడు. సర్వజన శ్రేయోభిలాషి. తననూ, తన ప్రతిభను, తన సంపత్తినీ సర్వం తన సద్గురువుకు మనసారా అర్పించే త్యాగి. త్యాగరాజ సంగీత వంశీయుడు. తనకు సోదరుడు అయినందుకు గర్వించి, నా అగ్ర సోదరునిగా, నా శ్రేయోభిలాషిగా నా గౌరవాన్ని సాదరంగా, ప్రేమపురస్సరంగా అర్పించి అంజలిస్తున్నాను' అన్నారు మంగళంపల్లి బాలమురళీకృష్ణ%--% 1986లో విజయవాడలో జరిగిన అన్నవరపు రామస్వామి షష్టిపూర్తి సభలో. నవనవోన్మేషమైన నాదసుధార్ణవులు రామస్వామి శిఖరాయమానమైన స్వరప్రభలకు ఇంతకంటె దీటైన అక్షరాంజలి ఏముంటుంది?

## మేము సైతం రైతు కోసం...

ఒక పూజారిని నిధి ఇవ్వాలని కోరగా 'ఎవరి కోసం ఈ నిధి? రామాలయం కోసమా?' అని అడిగారు. 'రాముడికైతే కావాల్సినంత డబ్బుంది. రైతులకే లేదు. కాబట్టి రైతు ఉద్యమానికి నేను సైతం...' అంటూ వంద రూపాయలు విరాళం ఇచ్చి తోడ్పడటం గమనార్హం. ప్రభుత్వ కార్యాలయాలు, రైతు బజార్లు, బస్టాండ్, రైల్వేస్టేషన్లు ఏవీ మినహాయింపు లేకుండా రైతు సంఘీభావ నిధికి కేంద్రాలు అయ్యాయి. ఎంత మొత్తం ఇచ్చారన్నది ముఖ్యం కాదు. ప్రభుత్వానికి నిరసన గళం వినిపించడం, రైతులకు సంఘీభావం తెలపడమనే గొప్ప సందేశం ప్రజలు అందించారు.

వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న రైతు ఉద్యమం పంజాబ్‌కే పరిమితమైందని...దేశం లోని ఇతర రాష్ట్రాల్లోని ప్రజలందరూ ఉద్యమంలో భాగస్వాములు కావటం లేదు కాబట్టి, వారందరూ కేంద్ర ప్రభుత్వ చట్టాలకు అనుకూలంగా ఉన్నారని... ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. రైతులను ఉగ్రవాదులుగా ముద్ర వేస్తోంది. ఇది రాజకీయ ఉద్యమం అని, ప్రజల మద్దతు లేదని ప్రభుత్వం అభాండాలు వేస్తోంది. ఈ వాదనలన్నీ తప్పని విజయవాడ నగర ప్రజలు ఆచరణలో రుజువు చేశారు.

ఉద్యమిస్తున్న రైతులు ఒంటరి వారు కాదని, ఆ ఉద్యమానికి విస్తృతమైన ప్రజల మద్దతు ఉందని...విజయవాడలో జనవరి 25న ఒక్కరోజు 'రైతు ఉద్యమ సంఘీభావ కమిటీ' చేపట్టిన రైతు రక్షణ నిధి కార్యక్రమం తేటతెల్లం చేసింది. ఒక్క రోజులోనే 40,000 మంది ప్రజలు రైతు రక్షణ నిధికి తమ వంతు కర్తవ్యంగా రూ.4,01,652 నిధి ఇచ్చి రైతులకు అండగా నిలబడ్డారు. వివిధ ప్రజా సంఘాల నేతలు, కార్యకర్తలు 750 మంది 250 దళాలుగా ఏర్పడి 150 కేంద్రాలలో 400 హుండీల ద్వారా ఈ నిధి వసూలు చేశారు.

### నోటుతో నిరసన

ఉద్యమాలతో నిరసనలు తెలియచేయటం చూశాం, ఓటుతో ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడం చూశాం. కానీ నోటు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు తమ నిరసన వ్యక్తం చేయడం, రైతు ఉద్యమానికి సంఘీభావం తెలపడం ఈ కార్యక్రమం ద్వారా చూస్తున్నాం. రైతుల దీనావస్థపై ప్రజలు తమ సానుభూతి కురిపించారు. అపూర్వమైన రీతిలో స్పందించి... స్వచ్ఛందంగా తమకు తోచిన విరాళాలు అందించారు. రైతు ఉద్యమానికి అండగా వున్నామని రుజువు చేశారు. "నేను సైతం-రైతు కోసం" అనే నినాదంతో "రైతుకు అండగా విజయవాడ నగరం" నిలబడింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై వివిధ వర్గాలలో ఉన్న అసంతృప్తిని సాధారణ ప్రజలు తమ విరాళాల ద్వారా వ్యక్తం చేశారు. వైసిపి, టిడిపి అధినేతలు బిజెపి ప్రభుత్వానికి భయపడి, తలొగ్గి పార్లమెంటులో వ్యవసాయ బిల్లులకు ఓటు చేసినా సాధారణ ప్రజలు మాత్రం నిర్భయంగా, బాహాటంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

ఒక వైపు అయోధ్యలో రామాలయ నిర్మాణాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వినియోగించుకోవాలనే వక్రబుద్ధితో బిజెపి, ఆర్ఎస్ఎస్ లు రామాలయ నిధి వసూలు చేస్తున్నాయి. బడా కార్పొరేట్ కంపెనీలు కోట్ల రూపాయల విరాళాలు సమర్పించుకుంటూ తమ ప్రభు (మోడీ) భక్తి ప్రకటిస్తున్నాయి. ఢిల్లీ రైతు ఉద్యమానికి మాత్రం సామాన్యులు, అట్టడుగు ప్రజలు తమ కష్టార్జితం నుండి రూపాయి, రూపాయి ఇచ్చి రైతులకు అండగా నిలుస్తున్నారు. ఒక పూజారిని నిధి ఇవ్వాలని కోరగా 'ఎవరి కోసం ఈ నిధి? రామాలయం కోసమా?' అని అడిగారు. 'రాముడికైతే కావాల్సినంత డబ్బుంది. రైతులకే లేదు. కాబట్టి రైతు ఉద్యమానికి నేను సైతం...' అంటూ వంద రూపాయలు విరాళం ఇచ్చి తోడ్పడటం గమనార్హం. ఆధ్యాత్మిక వాదులు అందరూ మతోన్మాదులు కారు. మానవత్వంతో స్పందించేవారు అన్ని తరగతులలో, అన్ని వర్గాలలోనూ వున్నారని దీనితో స్పష్టమైంది. ఒక యువతి కొద్దిరోజులుగా ముంతలో తాను దాచుకున్న డబ్బును రైతుల కోసం ముందుకొచ్చి ఆ మొత్తాన్ని విరాళంగా ఇవ్వడం అభినందించదగ్గ విషయం. ఓ పోలీస్ అధికారి, ఆయనతోపాటు వాహనంలో వచ్చిన సిబ్బంది అందరూ హుండీలో నిధి వేసి వెళ్లారు. నిధి వసూళ్ల కార్యక్రమాన్ని ఉద్యోగరీత్యా పరిశీలించడానికి వచ్చిన పోలీసు ఇంటిలిజెన్స్ సిబ్బంది ఒకరు, తాను ప్రత్యక్షంగా ఇస్తే ఏమవుతుందో అనే సందేహంతో ఒక రిక్షా కార్మికుడి ద్వారా హుండీలో రూ.50 వేయించడం చూస్తే...పోలీసులు మొదలు మాజీ సైనికుల వరకు రైతులకు అందరి మద్దతు వుందని అవగతమౌతుంది. ఈ కార్యక్రమాల్లో ఫోటోలు తీయడానికి వచ్చిన ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక ఫోటోగ్రాఫర్ కార్యక్రమంలో అరగంట సేపు ఉండి వివిధ భంగిమల్లో ఫోటోలు తీశారు. చివరికి వెళుతూ వెళుతూ తాను కూడా హుండీలో విరాళం వేసి వెళ్ళటం ఆశ్చర్యకరం. బడా కార్పొరేట్ మీడియా సంస్థ యాజమాన్యాలు ప్రభుత్వాలకు అనుకూలంగా ఉన్నా కింది స్థాయి సిబ్బంది... రైతులతో మమేకం అవుతున్నారనటానికి ఇదే తార్కాణం. అత్యధిక మంది ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చారు. కార్యకర్తలు గమనించకుండా వెళ్ళిపోతుంటే పిలిచి మరీ హుండీలో డబ్బులు వేసిన వారున్నారు. కరోనా వల్ల పనులు లేవని, అందువల్ల ఎక్కువ డబ్బు ఇవ్వలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూనే తమకు తోచినంత సహాయం చేశారు.

కొంతమంది యాచకులు భిక్షాటనతో సమకూర్చుకున్న దానిలో రెండు రూపాయలు, ఐదు రూపాయలు ఇచ్చి మానవత్వాన్ని ప్రదర్శించడం వెలకట్టలేని విషయం. ఈ నిధి కార్యక్రమాన్ని మీడియా, సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కొందరు బ్యాంక్ అకౌంట్ల ద్వారా నేరుగా ఢిల్లీకి నిధి పంపడం గమనార్హం.

# పేదల పొలాలు ఆక్రమించిన పెద్దోళ్ళు..!



## తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టిన పేద రైతులు

## మా పొలాలు మాకు ఇప్పించండి మహాప్రభో అని రోడ్డెక్కి వేడుకుంటున్న రైతులు

## విచారించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన తాసిల్దార్ సైదులు

మధిర, జనవరి 29, ప్రజాపాలన :మల్లారం గ్రామానికి చెందిన చింతపట్ల నరసింహారావు దారెల్లి నాగయ్య అనే పేద రైతులు గత 20 సంవత్సరాల నుండి సర్వేనెంబర్ 119 లో కొంత భూమి కలిగి ఉన్నారు. ఈ భూమి మా తండ్రులు పట్టా భూమి "భూ" ఆక్రమణకు గురై మా గ్రామానికి చెందిన కొందరు రైతుల కబంధ హస్తాల్లో ఇరుక్కుపోయింది అదే మని అడిగిన మా పొలం లోకి వెళ్లి చెట్లు కంప కొట్టిందామని వెళ్లినా మా పై దాడి చేస్తూ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. ఇదే విషయమై గతంలో జిల్లా కలెక్టర్ గారికి మరియు గత తాసిల్దార్ కు నిర్ణయించుకున్న న్యాయం జరగలేదని సంబంధిత రైతులు వాపోతున్నారు. పెద్దవాళ్ళకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయం అన్నా చందంగా మారిందని ఈ పేద రైతులు వాపోతున్నారు. మా తాత ముత్తాతల నుండి రెవెన్యూ రికార్డుల్లో పట్టాదారు గా ఉంటే అనుభవ దారిలోకి పెద్దవాళ్లు ఎలా వచ్చారు దీని వెనక ఎన్ని లక్షలు చేతులు మారాయి దీని గురించి పట్టించుకునే ప్రజా ప్రతినిధి గాని,ప్రభుత్వాలు గాని లేవా..? అంటూ ఆ పేద రైతులు రోడ్డెక్కి బోరున విలపిస్తున్నారు. ఇదే సర్వేనెంబర్ లో మా బంధువులకు కొంతమందికి పాస్ పుస్తకాలు వస్తే మాకు ఇవ్వటానికి వచ్చిన అడ్డంకి ఏంటి..? మేము పట్టా పాస్ పుస్తకాలు కి డబ్బులు ఇవ్వలేక మా భూములు మాకు రావడం లేదా..! ఎందుకు మాకు ఈదుస్థితి ఏర్పడింది అంటూ బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులు ఈరోజు మధిర లో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన దీక్ష చేపట్టి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల లారా..! ఇప్పటికైనా మంచి మనసుతో ఆలోచించి మాకు న్యాయం చేయండి మా తాతల ముత్తాతల నాటి భూములు మేము గత 20 సంవత్సరాల నుండి సాగు తీసుకుంటున్నాం రెక్కాడితే గాని డొక్కా డని కుటుంబాలు మావి.మాలాంటి పేద వారి పొట్ట కొట్టవద్దు మాకు రావాల్సిన భూమిని మాకు ఇప్పించాలని సిపిఎం ర్టీ నాయకుల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ విషయమై రైతులు చింతపట్ల నరసింహారావు, దారెల్లి నాగయ్య సూర్య తో మాట్లాడుతూ

వేము చాకలి (రజక) కులస్తులము. మా భూమి పట్టా మల్లవరం గ్రామము. మధిర మండలంలో ఉంది.

ఖాతా నెం.118సర్వే నెం.119ho - 0.1000.

81/2 - 2.0008/2/2 - 0.180శీ

%8/3/2 - 1.4900 కలిగి ఉన్నాము.

అట్టి భూమి చెట్లు, వొర్రెలు కలిగి ఉన్నందున, మేము చాలా పేద కులస్తులము. కనుక బాగు చేసుకునే స్థితి లేనందున గొడ్లు, మేకలు మేపుకొనుచున్నాము. అట్టి భూమిని ప్రభుత్వము వారు అనేక పథకాల కింద బాగు చేసినారు.

పై భూమి "భూ" ఆక్రమణకు గురై ఆ భూమి మా స్వాధీనములోనికి రావట్లేదు. భూ ఆక్రమణదారులు మేము తక్కువ జాతి అనే విధములో మా భూమి దగ్గరకు మమ్మల్ని రానివ్వటం లేదు. పట్టాదారుడు మా తండ్రి క్రీ చింతపట్ల సుబ్బయ్య పేరుమీద పట్టా వున్నది. మా తండ్రి గారు మరణించారు. కావున వారి కుమారుడైన నేను చింతపట్ల నరసింహ హక్కుదారుడను. కానీ ఆ భూమిని నేను కాని. మా తండ్రిగారు కాని ఎవరికీ అమ్మడం జరగలేదు. అయినా ఆ భూమి దగ్గరకు మ్మల్ని రానివ్వడం లేదు. పట్టాదారుడుగా మా తండ్రిగారైన శ్రీ చింతపట్ల సుబ్బయ్య గారి పేరుమీదనే ఉంది

కానీ, పహాణిలో

అనుభవదారులుగా,

కొంగర మురళీకృష్ణ, తండ్రి మధుసూధనరావు,

2) కొంగర వజ్రమ్మ. భర్త నాగేశ్వరరావు

కొంగర వీరభద్రం. తండ్రి శేషయ్య

నంబూరి హనుమంతరావు, తండ్రి వెంకయ్య పేర్లు వస్తున్నాయి.

కావున మాయందు దయవుంచి మాకు మా భూమిని మాకు ఇప్పించగలరని

కోరుచున్నారు.

లిపేద రైతులకు సిపిఎం పార్టీ మద్దతు:–లి

మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన నరసింహారావు నాగభూషణం అనే పేద రైతులకు సిపిఎం పార్టీ నాయకులు మంద సైదులు శీలం నరసింహారావు మద్దాల ప్రభాకర్ పడికంటి మురళి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మధు మద్దతు తెలిపి ఆ రైతుల పక్షాన వారి సమస్యను స్థానిక తాసిల్దార్ సైదులు గారికి విన్నవించారు. ఈ విషయమై తాసిల్దార్ సైదులు వివరణ ఇస్తూ ఈ విషయంపై సంబంధిత రైతులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని మా ఆర్ ఐ స్వయంగా వచ్చి మీ పొలాలను పరిశీలించి ఆ రిపోర్టర్ జిల్లా అధికారులకు పంపించడం జరుగుతుందని ఆయన వారికి తెలిపారు. దీంతో ఆ రైతులు నిరసన దీక్షను సిపిఎం నాయకులు శీలం నరసింహారావు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమించారు.

## పిబ్రవరి 10 వరకు వైకుంఠధామాల నిర్మాణం పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 29 ( ప్రజాపాలన ) : ఫిబ్రవరి 10వ తేదీ వరకు వైకుంఠధామాల నిర్మాణం పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు సూచించారు. పనులు పూర్తి చేయుటకు సర్పంచ్ లు, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక చొరవచూపాలని పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ మండలం కావూరెడ్డి గూడ, పాతూర్ గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న వైకుంఠధామాల నిర్మాణపు పనులను పరిశీలించారు. పనులలో పురోగతి లేనందున సర్పంచుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయకుంటే పిఆర్ చట్టం ప్రకారం చర్యలు తప్పవన్నారు. అన్ని సమస్యలను అధిగమించి సర్పంచులు, పిఆర్ ఇంజనీరింగ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలన్నారు. ప్రతి రోజు చేపట్టిన పనుల ఫోటోలను తన వాట్సాప్ కు పంపించాలని పిఆర్ ఏఈ చాణక్యరెడ్డిని ఆదేశించారు. పాతూర్ గ్రామంలో గత నాలుగు నెలల నుండి వైకుంఠధామం పనులు పూర్తి చేయాలని చెప్పినప్పటికీ నిర్లక్ష్యం వహించి పనులలో ఎలాంటి పురోగతి లేనందున గ్రామ సర్పంచ్ లలితమ్మపై తీవ్ర ఆగ్రహం వ్యక్త పరిచారు. పిఆర్ చట్ట ప్రకారం సర్పంచ్ కు నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రాత్రి పగలు రెండు షిఫ్ట్ లలో కార్మికులను వినియోగించి ఫిబ్రవరి 10 వరకు నిర్మాణపు పనులను పూర్తి చేయాలన్నారు. ఇట్టి పనులలో నిర్లక్ష్యం వహిస్తే పిఆర్ డిఈ ఏఈ లపై కూడా చర్యలు తప్పవన్నారు. మహిళా సర్పంచులు జిల్లాలో ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పనులు పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం పులుసుమామిడి గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి 9వ, 10 వ తరగతి విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభం అవుతున్నందున పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించారు. సీటింగ్ ఆరెంజ్మెంట్స్, ఐసొలేషన్ రూమ్, త్రాగు నీరు, మరుగుదొడ్లు, వంట గదిని పరిశీలించారు. 9వ తరగతిలో 17 మంది, 10వ తరగతిలో 19 మంది విద్యార్థులు ఉన్నారని పాఠశాల హెడమాస్టర్ రాంరెడ్డి కలెక్టర్ కు తెలియజేశారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ విద్యార్థులను దూరం దూరంగా కూర్చోబెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ డిఈ మాధవరెడ్డి, ఏఈ చాణక్యరెడ్డి, ఎంపీడీఓ సుభాషిణి, ఎంపీపీ చంద్రకళ, సర్పంచులు పురుషోత్తం రెడ్డి, లలితమ్మ, ఎంపీవో, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## స్మారక స్తూపం ఆవిష్కరణ

భద్రాద్రి కొత్తగూడెం, ప్రజా పాలన :ములకలపల్లి మండలం పరిధిలోగల ములకలపల్లి పంచాయితీ. పాత పోలీస్ స్టేషన్ దగ్గర అయితే బాబురావు స్మరక స్తూపం ఆవిష్కరణ. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ భాష చేతుల మీదుగా ఆవిష్కరణ నిర్వహించడం జరిగినది.ఆయన మాట్లాడుతూ బాబురావు తండ్రి శంకరయ్య తెలంగాణ సాదా తెలంగాణ సాయి దా పోరాటంలో కీలకపాత్ర పోషించారు ఉద్యమంలో చేసే అనేకమంది పేదల కోసం ఉద్యమాలు చేసిన నాయకుడు అనేక సమస్యల మీద పోరాడిన నాయకుడు ఈరోజు ములకలపల్లి ఈ స్థూపాన్ని ద్వారా ఆయన జ్ఞాపకాలు గుర్తుగా ఎల్లప్పుడూ మా హృదయంలో వెలుగు నింపుతాయి అని మనస్ఫూర్తిగా మేము కోరుకుంటున్నాము.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి %ంఎ% సాబీర్ పాషా , సభ్యులు సమితి నరాటి ప్రసాద్,మండల కార్యదర్శి చిట్టిబాబు, జడ్పీటీసీ సున్నం నాగమణి,%ఙఖా% మండల అధ్యక్షుడు తెల్ల చెన్నయ్య, %తీం% మండల నాయకులు శనగపటి సీతా రాములు, పుష్పలా చంద్ర రావు ,ఎంపీటీసీ కొర్రీ భద్రం, ఎంపీటీసీ జబ్బార్ ,నారాటి రమేష్,%వీతీజూం% మాండల అధ్యక్షుడు గంటా వెంకటేస్వర్లు, వెంకన్న, వీరు నాయక్ ,కొండయ్య, సడియం వెంకటేశ్వర్లు,బాబురావు, కుటుంబ సభ్యులు శసగిరి రావు. శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల సర్వసభ్య సమావేశం




గొల్లపల్లి, జనవరి 29 ( ప్రజాపాలన): గొల్లపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నక్క శంకరయ్య అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అథితిగా విచ్చేసిన జగిత్యాల జిల్లాపరిషత్తు చైర్పర్సన్ దావా వసంత- సురేష్ పాల్గొన్నారు. చైర్పర్సన్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేదిలేదని అన్నారు. ?పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్ లు లేవనెత్తిన ప్రశ్నలు కు ఎంపీపీ, జడ్పీటీసీ సమాధానం ఇస్తూ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖ ల అధికారులను ఆదేశించారు. అనంతరం తెలంగాణ రైతుబంధుక్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకర్, జడ్పీటీసీ గోస్కుల జలందర్, వైఎస్ ఎంపీపీ అవులసత్యం, ప్యాక్స్ చైర్మన్ లు రాజసుమన్ రావు గొల్లపల్లి, గన్దే వెంకటమాధవరావు చెందొలి, మంత్రి వేణు నంచర్ల, ఏఎంసి చైర్మన్ ముస్కు లింగారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ సంబంధించిన శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా పాలన : కరోనా సెలవలు అనంతరం ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి ప్రభుత్వ పాఠశాలలు ,వసంతి గృహాలు ఆశ్రమ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు తెరుచుకోనున్న దృష్ట్యా ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడుతున్నారు. మండలంలోని అయా గ్రామంలో లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్యక్ర మాలు గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులచే కొనగా కొనసాగుతున్నాయి. పాఠశాల ప్రాంగణలను శుభ్రం చేస్తూ.. చెత్తాచెదారాన్ని తొలగి స్తున్నారు. అదే విధంగా తరగతి గదులను సైతం శుభ్రంగా చేస్తున్నారు పాఠశాలకు హాజరయ్యే విద్యార్థు లకు అలాంటి సౌకర్యం కలగకుండా అని నీ ఏర్పాట్లు ను పూర్తి చేస్తున్నారు. మండల కేంద్రంలోని ములకలపల్లి లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంతాన్ని కూడా శుభ్ర పరుస్తున్నారు. బాలికల గురుకుల పాఠశాల కస్తూరిబా గురుకుల పాఠశాల వెనకబడ్డ తరగతులు బాలుర వసతి గృహాన్ని మండలంలోని పాఠశాలలు సుందరంగా తీర్చిదిద్ద .వసంత విగ్రహాల్లో ఎలక్ట్రానిక్ కు సంబంధించిన మరమ్మతు తోపాటు ఫ్యానులు మరమ్మతులు చేపడుతూ విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా అన్ని సిద్ధం చేస్తున్నారు.

## ˘500 చదరపు మీటర్ల లోపు బిల్డింగ్ అనుమతులకు ప్లాన్‌లు ఉండవు

### మధిర టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ వెల్లడి



మధిర, జనవరి 29, ప్రజాపాలన :మధిర మున్సిపాలిటీ పరిధిలోని నూతన భవన నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలపై టౌన్ ప్లానింగ్ అధికారి ఇటుకల భాస్కర్ వివరణ ఇచ్చారు. 500లోపు చదరపు మీటర్ల లోపు, రెండు అంతస్తుల వరకు, నిర్మించుకునే రెసిడెన్షియల్ భవన నిర్మాణాలకు సంబంధించి అనుమతుల విషయమై బిల్డింగ్ ప్లాన్ లు ఉండవని పేర్కొన్నారు. సదరు భవన నిర్మాణాల యజమానులు అనుమతులతో పాటు ప్లాన్లను సమర్పించాలని బ్యాంకుల ద్వారా ఇతర మార్గాల ద్వారా రుణాలు పొందే సమయంలో అడుగుతున్న విషయమై ఇటీవల జరిగిన సమావేశాల్లో చర్చించడం జరిగిందని, ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ మెమో నెంబర్ 6120 / 21 %ఙ్వ% 28 /01/202 1 న ఈమేరకు మార్గదర్శకాలను విడుదల చేయడం జరిగిందని భాస్కర్ వెల్లడించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా మంజూరు భవన నిర్మాణ అనుమతులు సంబంధించి భవనం యొక్క మొత్తం వైశాల్యం పూర్తి వివరాలను అనుమతి పత్రం లో పొందుపరచడం జరుగుతుందని, దీనికి అనుసంధానం చేయబడిన లిక్యూఆర్‌లి కోడ్ ద్వారా సదర్ అనుమతుల విషయమై తెలుసుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భవన నిర్మాణాల యజమానులు, బ్యాంకర్లు ఈ విషయాన్ని పరిగణించాలని %జూశీ% భాస్కర్ కోరారు.

## అనారోగ్యంతో మృతి చెందిన విఆర్ఏ కుటుంబానికి ఆర్థిక సహాయం...



బీరుపూర్, జనవరి 29 (ప్రజాపాలన): బీరుపూర్ మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన విఆర్ఏ నారపాక నర్సయ్య (41) గురువారం రోజున సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం రోజున బీరుపూర్ తహసీల్దార్ నాగార్జున దహన సంస్కారణలకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. మృతునికి భార్య ఇద్దరు చిన్న ఆడ పిల్లలు ఉన్నారు. ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామని తగిన న్యాయం చేస్తామని తహసీల్దార్ నాగార్జున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విష్ణు సర్పంచ్ పర్వతం రమేష్ ఆర్ఐ శ్యాంసుందర్ విఆర్ఏలు మల్లేష్ భూపతి రెవెన్యూ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# ఫారెస్టోళ్ళు భూమి లాక్కుంటారనే భయంతోనే రైతు పురుగుమందు తాగాడు

**–మోసపు మాటలతో పోడు రైతులను మోసం చేస్తున్న రేగా మండలంలో అడుగు పెట్టడానికి వీల్లేదు:అఖిలపక్షం**

**–భూమి పోతదనే భయంతోటే నా కొడుకు మందు తాగిండు:తల్లి వాగబొయిన లక్ష్మి**



పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముత్తయ్య



ఆత్మహత్యాయత్నం చేసిన రైతు తల్లి వాగబొయిన లక్ష్మి.



మాట్లాడుతున్న అఖిలపక్షం నాయకులు

గుండాల, జనవరి 29, ప్రజాపాలన :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అత్యంత మారుమూల మండలం గుండాల మండలం. ఇక్కడి రైతులు 90 శాతానికి పైగా పోడు వ్యవసాయం పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. అయితే 2005కు ముందు సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇస్తామని ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ చెప్పిన మాట విధితమే! అందులో భాగంగానే ఇప్పటి పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పోడు భూములకు పట్టాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని ఎన్నికల ముందు ఇక్కడి రైతులకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే! కానీ రోజురోజుకు పోడు రైతుల పై ఫారెస్ట్ అధికారుల దాడులు పెరిగి పోతుండడం గమనార్హం. ఇదిలా ఉండగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పోడు రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోమని, పోడు భూమిలోకి అడుగుపెడితే ఫారెస్ట్ వారిని తరిమికొట్టాలని ఒకపక్క చెప్తుంటే ఇంకో పక్క ఫారెస్ట్ అధికారులు మాత్రం వారి పని వారు చేసుకుంటూ పోతున్నారు. అందులో భాగంగానే గురువారం మండలంలోని పెద్దతోగు గ్రామం సమీపంలోని తూరుబాక గ్రామానికి చెందిన రైతు పూనెం లింగయ్య కు చెందిన భూమిలో ఫారెస్ట్ అధికారులు జేసీబీతో ట్రెంచ్ కొట్టడాన్ని చూసిన పెద్దతోగు గ్రామానికి చెందిన వాగబోయిన ముత్తయ్య అనే రైతు తన భూమి కూడా ట్రెంచ్ కొడుతున్న భూమికి ఆనుకుని ఉండడంతో తన భూమిలో కూడా ట్రెంచ్ కొట్టి లాక్కుంటారనే భయంతో గురువారం రాత్రి పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఒక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**ఫారెస్టోళ్ళు భూమి లాక్కుంటారనే భయంతోనే రైతు పురుగు మందు తాగాడు:అఖిలపక్షం**

ఫారెస్ట్ వాళ్ళు తన భూమిని లాక్కుంటారనే భయంతోనే రైతు వాగబోయిన ముత్తయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని అఖిలపక్ష నాయకులు అన్నారు. ఈ విషయమై శుక్రవారం పెద్దతోగు గ్రామానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఫారెస్ట్ అధికారులను ఉసిగొలిపి పోడు రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. 2005 కంటే ముందు నుంచి సాగులో ఉన్న భూములకు సైతం పట్టాలు ఇవ్వకుండా జేసీబీలతో ట్రెంచులు కొట్టడం సరికాదన్నారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఆదివాసీ గిరిజన రైతులను ఒత్తిడికి గురి చేసి, భయపెడుతూ ట్రెంచులు కొడుతూ ఆదివాసీ రైతుల ఉసురు పోసుకుంటుందని ఆరోపించారు. పట్టాలు ఇస్తామని ఆశ చూపి మండలంలోని నాలుగు గ్రామాల రైతుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్టు ప్రచారం జరుగుతోందన్నారు. పట్టాలు ఇవ్వకపోగా రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని ఇట్లైతే ఆదివాసీ రైతులు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదివాసీ రైతులకు మోసపూరిత మాటలు చెబుతూ మోసం చేస్తున్నారని రేగా కాంతారావుకు పినపాక నియోజక వర్గంలో గాని గుండాల మండలంలో గాని తిరిగే అర్హత లేదని చెప్పారు. ఇప్పటికైనా ఫారెస్ట్ దాడులను ఆపకపోతే తాము రైతుల తరపున ఎక్కడికి వెళ్లడానికైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈసం శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మామకన్ను సర్పంచ్ కొడెం ముత్యమాచారి, మండల కార్యదర్శి ఈసం పాపారావు,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జోగ నర్సయ్య, టీడీపీ మండల అధ్యక్షులు తోలెం సాంబయ్య, సీపీఐ మండల కార్యదర్శి వాగబొయిన రమేష్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కొడెం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**భూమి పోతదనే భయంతోనే నా కొడుకు మందు తాగిండు:రైతు తల్లి వాగబొయిన లక్ష్మి**

ఫారెస్టోళ్ళు భూమిని కూడా తీసుకుంటారనే భయంతోనే నా కొడుకు మందు తాగిండు. నా కొడుకుకు ఏదన్నా అయితే నన్ను ఎవరు చూస్తారు. మా భూమిని మేం చేసుకుంటే మీకేమైతాంది. నా కొడుకుకు ఏదైనా అయితే ఫారెస్టోళ్ళే బాధ్యులు.

## రోడ్ ప్రమాదలను అరికట్టండి: బెజవాడ రవి సిపిఐ పట్టణ కార్యదర్శి



మధిర, జనవరి 29, ప్రజాపాలన :మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇలాందులపాడు రోడ్ లో నిత్యం రోడ్ ప్రమాదాలు జరుగుతున్నా అనేకమంది క్షతగాత్రులు అవుతున్నా, కొందరి ప్రాణాలు పోతున్నా , స్థానిక పోలీస్ అధికారులు కనీసం రక్షణ చర్యలు చేపట్టక పోవడం చాలా బాధాకరం. ఇక మధిర మున్సిపాలిటీ వారు మధిరకు వచ్చే అన్ని రోడ్ల వెంట చెత్తను, కోళ్లు,మాంసం, చాపల వ్యర్థలను పోస్తున్నా అటుగా వచ్చే ప్రయాణికులు, పత్రికలు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరు. రోడ్ల వెంబడి వ్యర్ధాలకోసం కుక్కలు, పందులు ఆ ప్రాంతాలలో రోడ్ల మీద ప్రయాణించే వాహనాలకు తగలడం ద్వారా అనేకమంది ప్రమాదల బారినపడుతున్నారు. అదేరోడ్లో వైన్స్ షాప్ పక్కన రోడ్ల మీదనే అడ్డగోలుగా మందు తాగుతున్న అనేక గొడవలు కొట్లాటలు జరుగుతున్నా సంబంధిత అధికారులదృష్టికి స్థానిక మహిళలు తీసుకుకువెళ్లినా ఇంతవరకు పోలీస్ అధికారులుకాని మున్సిపాలిటీ వారు కానీ బహిరంగంగా రోడ్ల వెంబడి మందు తాగేవారిని అరికట్టలేకపోయారని బెజవాడ రవి విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల విజ్ఞప్తిని పట్టించుకోని రోడ్ ప్రమాదాలు జరగకుండా స్పీడ్ కంట్రోల్ కోసం బరికేడ్లు ఏర్పాటుచేయాలని రోడ్ల వెంట విచ్చలవిడిగా తాగే మందుబాబుల పనిపాట్టాలని పోలీస్ పెట్రోలింగ్ ను పెంచాలని పట్టణ ప్రజల పక్షాన కోరుతున్నాము.

## బైక్ ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మధిర, జనవరి 29, ప్రజాపాలన :మధిర మున్సిపాలిటీ పరిధిలోని గల వెంకట చారి. ఇతని వయస్సు 55 సంవత్సరాలు ఇతను మధిరలో పెయింటింగ్ వర్కర్ ఇతను మధిర నుండి ఎర్రుపాలెం లోని ఫారెస్ట్ బోర్డు రాయడం కోసం మధిర నుండి బైక్ పైన వెళుతుండగా ఇల్లెందుల పాడు గ్రామం వద్ద ఎదురుగా కుక్క రావడంతో అతను బైక్ పై నుంచి కింద పడిపోవడంతో అతనికి ఎడమ భుజానికి దెబ్బ తగలడంతో అక్కడ ఉన్న స్థానికులు 108 అంబులెన్స్ కి సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి 108 సిబ్బంది చేరుకొని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గజ్జలకొండ శివ నాగేశ్వరరావు పైలెట్ మణికుమార్ ప్రథమ చికిత్స అందినస్తూ మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది.

**ఆర్టిస్ట్ చారి గారిని పరామర్శించిన అన్న ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ మేళం**

మధిర ఇల్లందుల పాడు సమీపంలో యాక్సిడెంట్ జరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లిఆర్టిస్ట్ చారి గారిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన అన్న ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్లి

లిఉన్నత విద్యనభ్యసించి బీఈడీ పూర్తిచేసి నిజాయితీగా పెయింటింగ్ మరియు ఆర్టిస్ట్ గా జీవనం సాగిస్తున్న చారి గారు చాలా మందికి ఆదర్శనీయుడు. ఈ ప్రాంతంలో చారి గారు అంటే తెలియని వారు ఉండరు అన్ని రాజకీయ పార్టీలకు ఆ రోజుల్లో క్లాత్ బ్యానర్లపై సుస్వాగతం బ్యానర్లు వ్రాసి మారుతున్న కాలమాన పరిస్థితుల ప్రకారం ఇప్పటికీ అదే వృత్తిలో కొనసాగిస్తూ పిల్లల ఉన్నత విద్య అభ్యసిస్తున్న వారి అందరికీ ఆత్మీయుడు. చారి గారికి ఎటువంటి ఇబ్బంది లేదని కొంచెం విశ్రాంతి తీసుకోటే పూర్తిస్థాయిలో తిరిగి కోలుకుంటారని ప్రభుత్వ వైద్యులు తెలిపారు. త్వరగా కోలుకొని తిరిగి తన వృత్తిలో కొనసాగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం.






## పోలియో విజయవంతం చేయాలి

మధిర, జనవరి 29, ప్రజాపాలన : మండల పరధిలోని డెందుకూరు %జూష్ట్రషె% లొ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో పారామెడికల్ బృందం చేత ఈ నెల 31పోలియో ఆదివారం విజయవంతం చేయాలనీ %ఎం% లంకా కొండయ్య బృందం డెందుకు రు పొలాల్లో మరియు మధిర పట్నంలోశాంచరుజాతులు వారికీ పోలియో చుక్కలు ప్రాముఖ్యత గురించి సంపూర్ణగా తెలియ పరిచ్చినారు ఈ సందర్బంగా %ఎతీ% నాగరాజు మాట్లాడు తూ జనవరి 31పోలియో ఆదివారం విజయవంతం చేయాలనీ చూచించా: పోలియో పై అవగాహనా%ఎ%: ఈ కార్యక్రమంలో ఆరోగ్యాసిబంది %ను% సుబ్భాలక్ష్మి %ను% కాంతలీల %ూచీవీ% లు విజకుమారి %ఢ%జయమ్మ %ఢ%నాగమణి %ఢ%రాజేశ్వరి %ఢ%విజయ, విజయలక్ష్మి, సునీల, గుర్రముశ్రీనూ,నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

## ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి:జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 29 ( ప్రజాపాలన ) : పోలియో నిర్మూలనలో భాగంగా ఈ నెల 31 నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు 0–5 సంవత్సరాల వరకు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వెయాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు వైద్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు జిల్లాలో జనవరి 31 ( ఆదివారం ) రోజున పెద్ద ఎత్తున పోలియో చుక్కలు వేయాలని సూచించారు. 0–5 సంవత్సరాల పిల్లలను గుర్తించి చుక్కల మందు వేయాలని ఆదేశించారు. ఇందుకు గాను పోస్టర్లు, బ్యానర్లు ముద్రించి ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఐసిడిసి సిబ్బందిని వాలంటీర్లుగా వినియోగించుకోవాలని తెలిపారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మొదటి రోజు బూత్ ల వద్ద పిల్లలకు చుక్కలు వేయాలని, రెండవ, మూడవ రోజు ప్రతి ఇంటింటికి తిరిగి పిల్లలను గుర్తించి చుక్కల మందు వేయాలని కోరారు. మొబైల్ టీమ్ ల ద్వారా హైరిస్క్ ఏరియాలను సందర్శించి పిల్లలను గుర్తించి చుక్కల మందు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ సుధాకర్ శిండే, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జీవరాజ్, డాక్టర్ సాయిబాబా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేజీబీవీ యు.ఆర్.ఎస్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 29 ( ప్రజాపాలన ) : కేజీబీవీ యు.ఆర్.ఎస్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనిటీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటరత్నం బందెప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట కేజీబీవీ సిబ్బందితో కలిసి సామూహిక నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12 వేల మంది కస్తూర్బా గాంధీ యుఆర్ఎస్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో 475 కేజీబీవీ పాఠశాలలు 31 అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని గుర్తు చేశారు. పాఠశాలలో పని చేసే12 వేల మంది ఉద్యోగులు ఎన్నో సంవత్సరాల నుండి చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఏళ్ల నుండి ఉద్యమిస్తున్నా తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశల పోరాటంలో భాగంగా నిరాహారదీక్ష కాం్య(క్వాని్న నిర్వహించామన్నారు. టీఎస్ యుటిఎఫ్ పోరాటం వల్లనే కేజీబీవీ సిబ్బందికి 12 మాసాల జీతాలు అందుతున్నాయని చెప్పారు. ఎస్ఓలకు సిఆర్ టి లకు పోరాటాల ఫలితంగా ప్రస్తుతం స్వల్పంగా జీతాలు పెరిగాయని గుర్తు చేశారు. సిబ్బంది కష్టపడి పనిచేసి అద్భుత ఫలితాలు సాధిస్తున్నా గుర్తింపు లేకపోగా చిన్న చిన్న సంఘటనలకు సైతం ఉద్యోగాల నుండి తొలగించడం సరికాదన్నారు. అధికారులు ఉద్యోగులను వేధింపులకు గురిచేయడం సబబుకాదన్నారు. కేజీబీవీ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నూతన పిఆర్సి ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కళాశాలలో పనిచేసే ఎస్ఓలకు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని సూచించారు. సాధారణ ఉద్యోగులతో సమానంగా అన్ని సెలవులు మంజూరు చేయాలని వివరించారు. హెల్త్ కార్డులు, ప్రత్యేకంగా హాస్టల్ కేర్ టేకర్ లను నియమించాలని, పిఈటి లను పిడిలుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిరాహార దీక్షకు మద్దతుగా సిఐటియు నాయకులు మల్లేష్, బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మద్దతు తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ నాయకులు మోయిజ్ ఖాన్, మల్లికార్జున్ ,పరమేష్ వెంకటయ్య ,అజయ్, ప్రభాకర్ , రాములు, వెంకటేష్ ,బుచ్చయ్య కేజీబీవీ సిబ్బంది ప్రభావతి, స్వప్న ,పల్లవి ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |

# ఏ చర్మానికి ఏ మాస్క్



షేనియల్స్ ముఖారవిందానికి వనికొస్తాయి. కాని ఏ స్కిన్‌కు ఎలాంటి షేనియల్స్ నవ్వుతాయెా తెలుసుకోవడం చాలా అవసరం. అప్పుడే ఫలితం కూడా బాగుంటుంది. ఆ విశేషాలు ఇవి...

సాధారణ చర్మం కోసం యాపిల్ మాస్క్

యాపిల్‌ను చిన్న చిన్న ముక్కలుగా కోసుకుని తరువాత గుజ్జు మాదిరిగా చేసుకోవాలి. దీనికి తేనె కలిపి 10 నిమిషాల పాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. ఈ మిశ్రమాన్ని నిదానంగా మసాజ్ చేస్తున్నట్టుగా ముఖంపై అప్లై చేయాలి. అరగంటపాటు తరువాత శుభ్రంగా నీటితో కడుక్కోవాలి. యాపిల్‌లో విటమిన్ ఎ, బి, సి ఉంటాయి. ఫెనాల్స్ అనే యాంటీఆక్సిడెంట్ లభిస్తుంది. ఇవన్నీ సాధారణ చర్మానికి నిగారింపు వచ్చేలా చేస్తాయి.

మొటిమల చర్మానికి ఆరెంజ్ మాస్క్

ముఖంపై మొటిమలు ఉంటే ఎవ్వరికైనా ఆందోళన ఉంటుంది. మొటిమలు అధికంగా వస్తున్న వారు ఒక ఆరెంజ్, ఒక టీస్పూన్ పుదీనా, కొంచెం లెమన్ జ్యూస్ కలిపి గుజ్జు మాదరిగా చేసుకుని ముఖానికి మాస్క్ మాదిరిగా పెట్టుకోవాలి. అరగంట పాటు అలా వదిలేసి తరువాత చల్లని నీటితో కడుక్కోవాలి. ఆరెంజ్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు, జింక్ మొటిమలను నిరోధించడంలో తోడ్పడతాయి. ఈ సిట్రస్ ఫ్రూట్ జ్యూస్ మూసుకుపోయిన చర్మరంధ్రాలు తెరిచేలా చేస్తుంది. బ్లాక్‌హెడ్స్‌ను తొలగిస్తుంది.

డల్ స్కిన్ కోసం స్ట్రాబెర్రీ మాస్క్

అరకప్పు స్ట్రాబెర్రీల గుజ్జు, పావు కప్పు కార్న్‌స్టార్చ్‌ను పేస్ట్ మాదిరిగా చేసుకుని ముఖానికి పట్టించాలి. అరగంట తరువాత చల్లని నీటితో కడిగేసుకోవాలి. అలసిపోయినట్లుగా ఉన్న చర్మానికి, డల్‌స్కిన్‌కు ఇది బాగా పనిచేస్తుంది. స్ట్రాబెర్రీలో సాలిక్లిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మృతకణాలను తొలగించడంలో సహాయపడుతుంది.

౦ స్కిన్ పొడిబారినట్లుగా ఉంటే అప్రికాట్, రామాఫలం తొక్కలు బాగా పనిచేస్తాయి. ఒకవేళ ఆయిల్ స్కిన్ అయినట్లయితే యాపిల్ తొక్కలు పర్‌ఫెక్ట్.గ్రేప్, కుకుంబర్ పీల్స్ ఏస్కిన్ టైప్ వారైనా ఉపయోగించవచ్చు.

## అందమైన పాదాలకు..



ముఖం అందంగా కనిపించడానికి అమ్మాయిలు తెగ తాపత్రయపడుతుంటారు. అందుకోసం వాళు చేయని ప్రయత్నం ఉండదు. తమ ముఖం మెరిసిపోవడానికి రకరకాల బ్యూటీ టిప్స్‌ను ముఖం మీద ప్రయోగిస్తుంటారు. కానీ... పాదాల విషయానికొచ్చేసరికే మాత్రం ఎంతో అశ్రద్ధ చూపిస్తుంటారు. నిజానికి పాదాలకు సంబంధించి కూడా రకరకాల సమస్యలను నిత్యం ఎదుర్కొంటుంటాం. అరికాళ్లల్లో చెమట పట్టడం, ఎండవేడికి పాదాలపైనున్న చర్మం నల్లగా తయారవడం, పాదాలకు పగుళ్లు రావడం వంటివి వాటిలో కొన్ని. వీటిని అధిగమించడానికి కొన్ని టిప్స్....

౦మురికి పట్టిన పాదాలను స్నానం చేసే ముందర ప్యూమిక్ స్టోన్‌తో బాగా రుద్ది శుభ్రం చేసుకోవాలి. స్నానం చేసిన తర్వాత మాయిశ్చరైజర్‌ని పాదాలకు రాసి మసాజ్ చేయాలి. ఇలా రోజు చేస్తే పాదాలు మృదువుగా తయారవుతాయి.

–చాలామందికి వేసవి కాలంలో అరికాళ్లల్లో చెమట పడుతుంటుంది. కొందరైతే సీజన్లతో పనిలేకుండా ఈ సమస్యతో బాధపడుతుంటారు. చెమటపట్టిన ప్రదేశంలో టాల్కమ్‌పౌండర్‌ని చల్లుకోవాలి. అలాగే పాదాల నుంచి వచ్చే దుర్వాసన పోవడానికి అరికాళ్ల కింద టీ బ్యాగులను పెట్టుకోవాలి.

– పాదాలను బాగా కడుక్కున్న తర్వాత గ్లిజరిన్, బొప్పాయి గుజ్జు, తేనె, నిమ్మరసం కలిపిన మిశ్రమాన్ని పాదాలకు రాయాలి. ఇలా వారానికొకసారి చేస్తే పాదాలు ఎంతో మృదువుగా తయారవడమే కాకుండా వాటిపైనున్న చర్మం కూడా బాగా మెరుస్తుంది.

– పాదాలపైనున్న మృత చర్మం పోవడానికి పంచదార అద్దిన నిమ్మకాయముక్కలతో వాటిని బాగా రుద్దుకోవాలి. నిమ్మకాయ వాడడం వల్ల చర్మం మెరవడమే కాదు టానింగ్ కూడా పోతుంది.

– బ్యూటీ క్లినిక్‌లో తరచూ పెడిక్యూర్ చేయించుకోవడం వల్ల పాదాల పగుళ్లు పోయి ఎంతో అందంగా తయారవుతాయి.

## అరటిపండుతో అందంగా

అరటి పండుతో చర్మం మృదువుగా అవుతుందని చాలామందికి తెలుసు. అలాంటి అరటిపండుతో ఎన్ని రకాల ఫేస్‌ప్యాక్‌లు తయారుచేసుకోవచ్చో, అవి ఎలా ఉపయోగపడతాయో తెలుసుకోకపోతే ఎలా...

పొడి చర్మానికి: ఒక అరటిపండు గుజ్జులో మూడు టీస్పూన్ల తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడపై మాస్క్‌లా వేసుకోవాలి. అరగంట తరువాత గోరువెచ్చని నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం పొడిబారడం తగ్గుతుంది.

మెరిసే చర్మం కోసం : అరటిపండు గుజ్జులో కొద్దిగా నిమ్మరసం కలిపి ముఖానికి రాసుకోవాలి. ఇరవైనిమిషాల తరువాత ముఖాన్ని వేడి నీళ్లతో కడుక్కోలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే చర్మం మెరుస్తుంది.

స్క్రబ్: పంచదార కలిపిన అరటిపండు గుజ్జు స్క్రబ్‌లా పనిచేస్తుంది. ఈ మిశ్రమంతో మర్దనా చేసుకుంటే మృత కణాలు తొలగిపోయి చర్మం మృదువుగా అవుతుంది.

యాంటీ ఏజింగ్: అరటిపండు, అవకాడోను గుజ్జుగా చేయాలి. ఈ మిశ్రమంతో ఫేస్‌మాస్క్ వేసుకొని ఇరవై నిమిషాల తరువాత కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే వయసువల్ల చర్మంపై ఏర్పడే ముడతలు, గీతలు తొలగిపోయితాయి.

కళ్లకు: అరటిపండు గుజ్జుని కళ్ల చుట్టూ రాసుకొని పావుగంట తరువాత చల్లని నీళ్లతో కడిగేయాలి. ఇలా చేయడం వల్ల కంటి చుట్టు ఏర్పడే నల్లటి వలయాలు తగ్గిపోతాయి.



## బొప్పాయితో బ్యూటీ



పండిన బొప్పాయి నుంచి రెండు చిన్నముక్కల్ని కట్ చేసి చూర్ణం చేసుకుని ఒక బౌల్‌లో తీసుకోవాలి. దీనికి కొద్దిగా పాలు, ఒక టేబుల్ స్పూన్ తేనె కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడకు అప్లై చేయాలి. ఇరవై నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. ఇది మాయిశ్చరైజర్‌లా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఈ ఫేస్‌ప్యాక్ పొడి చర్మాన్ని నిగనిగలాడేలా చేస్తుంది.ఒక బౌల్‌లో రెండు టేబుల్ స్పూన్ల బొప్పాయి చూర్ణం తీసుకుని, అంతే పరిమాణంలో ముల్తాన్ మట్టి కలపాలి. రోజ్ వార్ వేసి బాగా కలపాలి. దీన్ని ముఖానికి పట్టించి ఆరిపోయాక చల్లని నీటితో శుభ్రం చేయాలి. ఆయిలీ స్కిన్ వారికి ఈ ఫేస్‌ప్యాక్ బాగా నప్పుతుంది. ముఖంపై ఉండే మొటిమలను ఇది అరికడుతుంది.ఒక బౌల్‌లో రెండు టేబుల్ స్పూన్ల బొప్పాయి గుజ్జును తీసుకుని అందులోకి పది చుక్కల నిమ్మరసం కలపాలి. బాగా మిక్స్ చేసి ముఖానికి పట్టించాలి. ఇలా తరచుగా చేయటం వల్ల ముఖంపై ఉండే నల్లటి మచ్చలు తొలగిపోతాయి.

## చల్లచల్లని అందం...



వేసవిలో దాహార్తి తీర్చుకునేందుకు చల్లచల్లటి పానీయాలు సేవించడం సహజం. అంతే సహజంగా చర్మానికి కూడా చల్లటి పదార్థాలను అందించాలి. అలా అందిస్తేనే వేడిగాలుల, సూర్యకిరణాల బారిన పడి చర్మం నిస్సారం కాకుండా ఉంటుంది. ఇందుకు పాటించాల్సిన నియమం ఒకటి ఉంది. అదేంటంటే ఎటువంటి రసాయన ఉత్పత్తులు వాడకుండా సహజ పదార్థాలను వాడాలి. అదెలాగో చదివేయండి...ట్యాన్ తొలగించుకునేందుకు ముఖానికి బ్లీచ్ వేసుకుంటుంటారు. బ్లీచ్ వాడడం ఇష్టంలేని వాళ్లు ఈ ప్యాక్ ట్రై చేయొచ్చు. పెరుగులో శెనగపిండి కలిపి పేస్ట్‌లా చేయాలి. ఇందులో అర చెక్క నిమ్మరసం కూడా కలిపి ప్యాక్ వేసుకోవాలి. సిట్రస్ సహజసిద్ధమైన బ్లీచ్‌లా పనిచేసి ట్యాన్ తొలగిపోవడమే కాకుండా ముఖ చర్మం మెరుస్తుంటుంది.మిగలపండిన బొప్పాయిని మెత్తగా చేసి అందులో కొద్దిగా ఓట్‌మీల్ కలిపితే సహజసిద్ధమైన స్క్రబ్ రెడీ. ఇందులో గుడ్డు తెల్లసొన కూడా కలిపితే వదులుగా ఉన్న చర్మం బిగుతుగా అవుతుంది. ఈ ప్యాక్ వల్ల చర్మం శుభ్రపడి, యవ్వనంగా కనిపిస్తారు.కొన్ని కీరదోసకాయ ముక్కలు, నాలుగు లేదా ఐదు బాదం గింజలు తీసుకుని మిక్సీలో వేసి గ్రైండ్ చేయాలి. ఈ గుజ్జులో చల్లటి పాలు కలిపి ఫేస్‌ప్యాక్ వేసుకుంటే చర్మం మృదువుగా తయారవుతుంది. శరీరంలోనుంచి వేడిని కూడా లాగేస్తుంది.పచ్చి బంగాళాదుంప తురుముని మిక్సీలో వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఇందులో కొద్దిగా ఆరెంజ్ రసం కలపాలి. లేదా ఆరెంజ్ తొక్కలయినా వేసుకోవచ్చు. పొడి చర్మం వాళ్లు ఈ మిశ్రమంలో ఒక స్పూన్ తాజా మీగడ కలుపుకోవాలి. ఈ ప్యాక్‌తో యవ్వనవంతమైన చర్మం సొంతం అవుతుంది.ఎరుపుయాపిల్ లేదా మిగలపండిన టొమాటోల్లో కొద్దిగా తేనె వేసి మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేయాలి. జిడ్డు చర్మం గల వాళ్లు ఈ ప్యాక్ వేసుకుంటే ముఖం తాజాగా ఉంటుంది. ట్యాన్ కూడా తొలగిపోతుంది.

# బ్లాక్‌హెడ్స్ పోగొట్టాలంటే..



తెల్లటి ముఖ చర్మం మీద నల్లని పొక్కులు వస్తూ ఉంటాయి. ముక్కుకు రెండు వైపులా, చుబుకం మీద వచ్చే ఈ నల్ల పొక్కుల్నే 'బ్లాక్ హెడ్స్' అంటారు. వీటిని వదిలించటానికి సులువైన చిట్కాలున్నాయి.

బ్లాక్ హెడ్స్ అంటే?

పూడుకు పోయిన చర్మ రంధ్రాలే బ్లాక్ హెడ్స్. చర్మంపై ఉండే వెంట్రుకల మొదళ్లు మృత చర్మ కణాలు, కెరాటిన్, నూనెలతో పూడుకుపోయినప్పుడు బ్లాక్‌హెడ్స్ తయారవుతాయి. నుదురు, బుగ్గలు, ముక్కు మీద తలెత్తే ఈ బ్లాక్‌హెడ్స్ సమస్య నూనె చర్మం కలిగిన వారిని ఎక్కువగా బాధిస్తూ ఉంటుంది.

కారణాలుజి

బ్లాక్ హెడ్స్ రావడానికి చర్మ రంధ్రాలు పూడుకుపోవడంతోపాటు ఇతర కారణాలు కూడా ఉన్నాయి. అవేంటంటే...

ఒత్తిడి

హార్మోన్లలో మార్పులు

అపరిశుభ్ర చర్మం

కాస్మటిక్స్‌జి

స్మోకింగ్

ఆల్కహాల్

కెఫీన్‌జి

ఆర్గానిక్ రా హనీ

ఒక టీ.స్పూను స్వచ్ఛమైన తేనె ఒక టీస్పూను పాలు కలపాలి. ఈ మిశ్రమాన్ని పది సెకండ్లపాటు వేడిచేసి చల్లారాక బాగా కలిపి బ్లాక్ హెడ్స్ మీద ఒక లేయర్‌లా అప్లై చేయాలి. తర్వాత పొడి బట్టను ఆ ప్రదేశంలో అంటించి బాగా అతుక్కున్న తర్వాత పీకేయాలి. అప్పుడు బట్టతోపాటు బ్లాక్‌హెడ్స్ కూడా ఊడి వచ్చేస్తాయి. తర్వాత చ్ల నీళ్లతో కడిగేసుకోవాలి.

బేకింగ్ సోడా

గోరువెచ్చని నీళ్లలో బేకింగ్ సోడా కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌తో వృత్తాకారంలో బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రదేశంలో మసాజ్ చేయాలి. ఇలా చేస్తే చర్మ రంధ్రాలు తెరుచుకుని బ్లాక్‌హెడ్స్ బయటకు వచ్చేస్తాయి. తర్వాత నీళ్లతో ముఖం శుభ్రంగా కడుక్కుని మాయిశ్చరైజర్ అప్లై చేయాలి.

తేనె, దాల్చిన చెక్క

దాల్చిన చెక్క, తేనెలను సమపాళ్లలో తీసుకుని పేస్ట్‌లా తయారుచేయాలి. ముఖం మీద అప్లై చేసి శుభ్రమైన బట్టతో కప్పేయాలి. 5 నిమిషాలాగి శుభ్రంగా కడిగేసుకోవాలి.

నిమ్మరసం, బేకింగ్ సోడా

ఒక స్పూను నిమ్మ రసంలో బేకింగ్ సోడా కలిపి పేస్ట్‌లా చేసి బ్లాక్‌హెడ్స్ మీద అప్లై చేయాలి. మునివేళ్లతో సున్నితంగా 3 నిమిషాలపాటు మసాజ్ చేసి నీళ్లతో కడిగేసుకోవాలి.

టమేటాజి

టమేటాల్లో బ్లాక్‌హెడ్స్‌ను పొడిబార్చే యాంటీసెప్టిక్ గుణాలుంటాయి. కాబట్టి రాత్రి పడుకోబోయేముందు టమేటా గుజ్జును ముఖానికి పట్టించాలి. ఉదయాన్నే చల్ల నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా క్రమం తప్పక వారం రోజులపాటు చేస్తే బ్లాక్‌హెడ్స్ తొలగిపోతాయి.

టూత్‌పేస్ట్‌జి

బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రదేశంలో టూత్‌పేస్టను పల్చని లేయర్‌లా అప్లై చేయాలి. 25 నిమిషాలాగి చల్ల నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా రెండు వారాలపాటు చేస్తే బ్లాక్‌హెడ్స్ వదులుతాయి.

ఓట్‌మీల్, పెరుగు

2 స్పూన్ల ఓట్‌మీల్‌కు 3 స్పూన్ల పెరుగు, ఒక టీస్పూను నిమ్మరసం, ఒక టీస్పూను ఆలివ్ ఆయిల్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి.

గుడ్డు తెల్లసొన, తేనె

రెండు గుడ్ల తెల్ల సొనలకు ఒక టే.స్పూను తేనె కలిపి బాగా గిలక్కొట్టాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి అరగంట ఆగి కడిగేసుకోవాలి. ఇవన్నీ జాగ్రత్తగా చేస్తే తప్పక ప్రయోజనం ఉంటుంది.

# బియ్యం కడిగిన నీటితో..

బియ్యం కడిగిన నీటిని పారబోయడమో.. మొక్కలకు పోయడమో చేస్తుంటాం. మీ ముఖవర్చస్సును మార్చే శక్తి నీటికి ఉంది. రైస్‌వాటర్‌లో ఉండే విటమిన్స్, మినరల్స్ చర్మానికే కాదు కురులకూ అదనపు సౌందర్యాన్ని అందిస్తాయి. మొటిమలపై కూడా బియ్యం కడిగిన నీళ్లు ప్రభావం చూపిస్తాయి. కాటన్ బాల్స్‌తో బియ్యం కడిగిన నీటిని అద్దుకుని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల మీ చర్మం తాజాగా, మృదువుగా తయారవుతుంది.చర్మంపై రాషెస్ ఉన్న చోట ఈ నీటితో కడగడం వల్ల మంచి గుణం కనిపిస్తుంది. పదిహేను నిమిషాల వ్యవధిలో రెండుసార్లు బియ్యం కడిగే నీటితో ముఖాన్ని వాష్ చేసుకుంటే ముఖంపై మరకలు తగ్గుతాయి. అంతేకాదు బియ్యం నీటిలో ఓ నూలు వస్త్రాన్ని ఉంచి.. దానితో ముఖాన్ని రుద్దుకుంటే మీ ముఖం నిగనిగలాడుతుంది.బియ్యం నీటిని కురులకు, కుదుళ్లకు బాగా పట్టించి అరగంట తర్వాత తలస్నానం చేస్తే సిల్కీ హెయిర్ మీ సొంతం అవుతుంది. ఈ నీళ్లకు ఐదు చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ కలిపితే మరింత ఫలితం కనిపిస్తుంది. వారానికి రెండుసార్లు ఇలా చేస్తే కురులు బలంగా తయారవుతాయి. హెయిర్ కండీషనర్‌గా ఈ నీళ్లు పనిచేస్తాయి. రైస్‌వాటర్‌కు కాసింత ఎసెన్షియల్ ఆయిల్, లావెండర్ ఆయిల్ కలిపి జుట్టుకు అప్లై చేయాలి. పది నిమిషాల తర్వాత చల్లటి నీటితో హెడ్‌బాత్ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.



# ఆకర్షణీయమైన రూపం సులభంగా సొంతం

టీనేజ్‌లోకి వచ్చిన తరువాత యువతీయువకులు మాట్లాడుకునే విషయాలలో రంగు, రూపం గురించిన అంశాలే ఎక్కువగా ఉంటాయి. ముఖం అందంగా లేదని, ఇంకొంచెం కోలగా ఉంటే బాగుండేదని, రంగు తక్కువగా ఉన్నానని, చర్మం మృదువుగా కాంతివంతంగా లేదని, జుట్టు ఒత్తుగా లేదని బాధపడుతుంటారు. అయితే ఈ సమస్యలన్నీ ప్లాస్టిక్ సర్జరీతో, కాస్మెటిక్ చికిత్సలతో దూరమవుతాయని, 6 నుంచి 12 నెలల్లో నచ్చిన రూపురేఖలు, ఒత్తైన జుట్టు సొంతం చేసుకోవచ్చని అంటున్నారు ప్లాస్టిక్ అండ్ కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ వెంకట్‌తోట.



ముఖకవళికలు మార్చుకోవడానికి ముక్కు సర్జరీ(రైనోప్లాస్టి), దవడసర్జరీలు, పెదవుల సైజు తగ్గించడం, చెంపల మీద దవడకు ఇంప్లాంట్స్ పెట్టడం, గడ్డాన్ని ముందుకు లేక వెనక్కు జరపడం వంటి సర్జరీలు చేయించుకోవాలి. అనుభవజ్ఞులైన ప్లాస్టిక్ సర్జన్ మీ ముఖాన్ని వివిధ కోణాల్లో పరిశీలించి మీకు ఏమి మార్పులు అవసరమో చెబుతారు.

మృదువైన, కాంతివంతమైన చర్మం : పుట్టుకతోనే తెల్లని కాంతివంతమైన మృదువైన చర్మాన్ని కలిగి ఉండటం కొందరికి సహజంగానే వస్తుంది. కానీ చాలా మందికి ఎండ ఎక్కువగా సోకడంతో, మొటిమలతో వచ్చే గుంటల వల్ల ముఖం మీది చర్మం మొద్దుబారి కళా విహీనంగా తయారవుతుంది. ఒక్కోసారి వారు సహజంగా ఉన్న చర్మం రంగుని కూడా కోల్పోతారు. సహజంగా మంచి రంగు కలిగి ఎండ ఎక్కువగా సోకడం వల్ల కానీ, ఏదేని మందుల ప్రభావంతో కానీ, అనారోగ్య కారణాల వల్ల కానీ చర్మం రంగును కోల్పోయిన వారు మెడికల్ కాస్మెటిక్ చికిత్సలతో మంచి రంగును, మృదువైన చర్మాన్ని తిరిగి పొందవచ్చు. గ్లుటథయోన్ వంటి యాంటీఆక్సీడెంట్లు కలిగిన మాత్రలు చర్మపు రంగుని, మృదుత్వాన్ని తిరిగి పొందడానికి ఉపయోగపడతాయి.

సహజంగానే నల్లని రంగు ఉన్న వారు కూడా ఈ చికిత్సలతో 20 నుంచి 30 శాతం వరకు ప్రయోజనం పొందవచ్చు.

మెకానికల్ డెర్మాబ్రాసన్/డైమండ్ డెర్మాబ్రాసన్ : తక్కువ కాలంలో మంచి ఫలితాలను పొందాలనుకునే వారికి ఈ ప్రక్రియ మంచి ఫలితాలను ఇస్తుంది. నిపుణులైన ప్లాస్టిక్ సర్జన్లు ఈ ఆపరేషన్ చేస్తారు. పూర్తి మత్తు, కానీ ముఖం వరకు మత్తు ఇచ్చి కానీ ఈ చికిత్స చేస్తారు. ముఖం మీద చర్మాన్ని సున్నితమైన పరికరాలతో ఒక పలుచని పొరను తీసివేయడం ద్వారా మృదువుగా చేస్తారు. ఒక వారం రోజులు ముఖానికి బ్యాండేజ్ వేసుకోవాల్సి ఉంటుంది. రెండు నెలల వరకు ఎండ తగలకుండా చూసుకోవాలి. ఈ సర్జరీ ద్వారా చర్మపు పూర్వపు రంగును ఒక్క సిట్టింగ్‌లోనే పొందవచ్చు. మొటిమల ద్వారా ఏర్పడిన గుంతలకు, మచ్చలకు ఈ సర్జరీ మంచి పరిష్కారాన్ని చూపుతుంది. మంగు మచ్చలకు ఈ సర్జరీ మంచి పరిష్కారాన్ని చూపుతుంది. ఒక్కసిట్టింగ్‌లోనే మచ్చలన్నీ కనిపించకుండా పోతాయి.

కెమికల్‌పీల్స్ : వాస్తవానికి కెమికల్ పీల్స్‌లో వాడే కెమికల్స్ మొక్కల నుంచి, పాల నుంచి, చెరకు రసం నుంచి తీస్తారు. ఇవి ఆర్గానిక్ యాసిడ్స్. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో ఇవి చాలా సురక్షితమైనవి. మూడు నుంచి ఆరు నెలల సమయంలో ఈ చికిత్స ద్వారా మంచి చర్మపు రంగును పొందవచ్చు. చర్మాన్ని కాంతివంతంగా మృదువుగా మార్చుకోవచ్చు.

చర్మం శరీరంలోని అతి పెద్ద ఆర్గాన్. శరీరంలోని అన్ని అవయవాల కంటే ఎక్కువగా వాతావరణంలోని మార్పులకు, దుమ్ము, ధూళికి, చల్లని, వేడి గాలులకు లోనవుతుంది. చర్మంపై పొరలు వాతావరణంలోని మార్పులకు స్పందిస్తాయి. కనుక మంచి రంగు ఉన్న వారు కూడా వేడి వాతావరణానికి సూర్యరశ్మికి లోనయినపుడు నల్లగా మారతారు. కనుక చర్మానికి తీసుకునే చికిత్సలు జాగ్రత్తలు రెగ్యులర్‌గా తీసుకోవాల్సి వస్తుంది. ఉదాహరణకు కెమికల్‌పీల్స్ ప్రతి రెండు నెలలకొకసారి తీసుకోవాలి. ముఖానికి విటమిన్ సీరమ్స్ వాడుతూ ఉండాలి. కోజిక్ యాసిడ్, అర్బుటిన్ వంటి మెలనిన్ పిగ్మెంట్‌ని తగ్గించే క్రీములు రెగ్యులర్‌గా వాడాలి. బయటకు వెళ్లే ముందు ఎస్‌పీఎఫ్ 50 కన్నా ఎక్కువగా ఉండే సన్‌స్క్రీన్‌లు వాడాలి. రెగ్యులర్‌గా యాంటీ ఆక్సిడెంట్‌లు ఉండే ఆకుకూరలు, పళ్లు తినాలి.

చర్మానికి పోలిష్ : అతి కొద్ది సమయంలో చర్మం మృదువుగా మెరుస్తూ రావడానికి ఈ చికిత్స ఎంతో ఉపయోగపడుతుంది. మొదట వారానికి ఒకసారి నాలుగు వారాలు తీసుకోవాలి. తరువాత నెలకోసారి చేయించుకుంటే ఫలితాలు ఎప్పటికీ ఉంటాయి.

జుట్టు రాలిపోవడం : జుట్టు రాలిపోవడం, బట్టతల రావడం వంటి సమస్యలకు కాస్మెటిక్ చికిత్సలు శాశ్వత పరిష్కారాన్ని అందిస్తాయి.

చక్కని శరీరాకృతి : లైపోసక్షన్ లేక లైపోస్కల్ప్చర్ సర్జరీ ద్వారా సన్నని నడుమును, తొడభాగాలను, తీరైన పొట్టను పొందవచ్చు. చర్మం కింద అధికంగా చేరిన కొవ్వును తీసివేసి శిల్పంలాంటి ఆకృతిని తీసుకురావచ్చు.

బ్రెస్ట్ ఇంప్లాంట్స్: అగ్మెంటేషన్ మమ్మోప్లాస్టి ద్వారా ఛాతీ పెరగని స్త్రీలు అద్భుతమైన ఫలితాలు పొందవచ్చు. ఒక్కసిట్టింగ్‌లోనే కావలసిన సైజును పొందవచ్చు.

పురుషుల్లో ఛాతీ పెరిగితే...: పురుషుల్లో అతిగా పెరిగిన ఛాతీని తగ్గించడానికి ప్లాస్టిక్ సర్జరీ బాగా ఉపయోగపడుతుంది. కొందరు పురుషుల్లో స్త్రీలలో మాదిరిగా రొమ్ములు పెరుగుతాయి. వారు ఈ సర్జరీలతో పరిష్కారం పొందవచ్చు.

ముఖంలో చేయించుకోదగిన మార్పులు

ముక్కు సర్జరీ : ముక్కు సంబంధించిన మార్పులు 17 లేక 18 ఏళ్లు పైబడిన తరువాత ఎప్పుడైనా చేయించుకోవచ్చు.

చెవి: కొంతమందిలో పుట్టుకతో చెవిలేకపోవడం, చెవి సరైన ఆకారం లేకపోవడం జరుగుతుంది.

చెవికి సంబంధించిన ఏ సర్జరీయైనా 8 ఏళ్లు దాటినా తరువాత చేయించుకోవచ్చు.

పెదవులు : పెదవులు లావుగా ఉన్నట్లయితే ప్లాస్టిక్ సర్జరీ ద్వారా నాజుగ్గా చేయించుకోవచ్చు. నల్లగా ఉంటే కాంతివంతంగా మార్చుకోవచ్చు.

దవడ, గడ్డం : దవడ, గడ్డాన్ని కావలసిన విధంగా ముందుకు, వెనక్కి జరుపుకోవచ్చు. ఈ సర్జరీని జీనోప్లాస్టి అంటారు. ఈ సర్జరీలతో ముఖకవళికలు చాలా వరకు మారుతాయి. ఆకర్షణీయమైన రూపం సొంతమవుతుంది.



# మరో ఐటెం సాంగ్‌తో అదరగొట్టబోతున్న అనసూయ



జబర్దస్త్ యాంకర్ అనసూయ నటిగా వరుస సినిమాల్లో నటిస్తుంది. ఈమె ప్రధాన పాత్రలో నటించిన థ్యాంక్యూ బ్రదర్ సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. ఆ సినిమా లో అనసూయ పాత్ర కు మరో సారి విమర్శకుల ప్రశంసలు దక్కడం ఖాయం అంటున్నారు. ఇటీవలే విడుదలైన థ్యాంక్యూ బ్రదర్ సినిమా ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఇక ఆ సినిమా మాత్రమే కాకుండా అనసూయ ఇంకా పలు సినిమాలకు కమిట్ అయ్యింది.. అవుతూనే ఉంది. ఇటీవలే ఈమె చావు కబురు చల్లగా సినిమాలో ఐటెం సాంగ్ ను చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అనసూయకు ఐటెం సాంగ్ కొత్తేమి కాదు. ఇప్పటికే జబర్దస్త్ ఐటెం సాంగ్స్ లను చేసిన ఈ అమ్మడు ఖచ్చితంగా చావు కబురు చల్లగా సినిమాకు మాస్ మసాలా టచ్ ఇచ్చేలా అద్భుతమైన ఐటెం సాంగ్ చేయడం ఖాయం అంటున్నారు. ఆర్ ఎక్స్ 100 కార్తికేయ హీరోగా లావణ్య త్రిపాఠి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. మాస్ ఆడియన్స్ ను ఆకట్టుకునేందుకు ఈ సినిమాలో ఐటెం సాంగ్ ను పెట్టబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈమద్య కాలంలో బుల్లి తెరపై మరియు వెండి తెరపై స్టార్ గా దూసుకు పోతున్న అనసూయ అయితే ఖచ్చితంగా పాటకు యాప్ట్ అవుతుందనే ఉద్దేశ్యంతో ఆమెను ఎంపిక చేశారు. అల్లు అరవింద్ సమర్పణలో ఈ సినిమాను బన్నీ వాసు నిర్మిస్తున్న విషయం తెల్సిందే. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ను పూర్తి చేసి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు.

# శ్రుతి ప్రియుడు రొనాల్డినోలా ఉన్నాడంటూ..!


మాస్ మహారాజా రవితేజ.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ లాంటి అగ్ర కథానాయకుల సరసన కంబ్యాక్ ని ఘనంగా ప్లాన్ చేసింది శ్రుతిహాసన్. క్రాక్ సంక్రాంతి బరిలో రిలీజై ఘనవిజయం అందుకుంది. శ్రుతికి ఇది పర్ఫెక్ట్ రీలాంచ్ అనే చెప్పాలి. వకీల్ సాబ్ సమ్మర్ లో రిలీజ్ కానుంది. తాజాగా శ్రుతి హాసన్ తన 35 వ పుట్టినరోజు సందర్భంగా బోయ్ ఫ్రెండ్ లుక్ ని రివీల్ చేయగా అది వైరల్ గా మారింది. మిడ్ నైట్ పార్టీలో అతగాడి హల్ చల్ గురించి ఆసక్తిగా ముచ్చటించుకుంటున్నారు. ఈ బర్త్ డే పార్టీలో తన స్నేహితురాలు తమన్నా భాటియా కూడా పాల్గొన్నారు. మిల్కీతో పాటు శ్రుతి సోదరి అక్షర హాసన్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇక ఈ పుట్టినరోజు వేళ తన ఇల్లుస్ట్రేటర్ ఆర్ట్ ను శ్రుతి బోయ్ ఫ్రెండ్ శంతను హజారిక షేర్ చేయగా అది మీడియాలో సెన్సేషన్ అయ్యింది. వెండి.. నలుపు .. బంగారు బెలూన్లు .. చాలా ప్రేమతో ఈ స్పెషల్ డేను జరుపుకున్నారు వీరంతా. రుచికరమైన చాక్లెట్ కేక్ ని కట్ చేశారు. ఇక తన పుట్టినరోజు వేళ కొత్త బోయ్ ఫ్రెండ్ తో ప్రత్యక్షమైన శ్రుతి గురించి వాడి వేడిగా చర్చ సాగుతోంది. శ్రుతి కొత్త బోయ్ ఫ్రెండ్ రొనాల్డినోలా.. బెక్ హాంలా హాట్ గా ఉన్నాడంటూ గాళ్స్ లో కామెంట్లు వినిపిస్తున్నాయ్. శంతను ఇండిపెండెంట్ ర్యాపర్.. ఇల్లుస్ట్రేటర్ గా కెరీర్ ని సాగిస్తున్నారు. శ్రుతికి మ్యూజిక్ బ్యాండ్ అభిరుచి ఉంది కాబట్టి చాలా కాలం నుంచి పరిచయం అని తెలిసింది.

# పుష్ప విడుదల.. 'మహేష్'కు దారిలేకుండా చేస్తోందా??



టాలీవుడ్ స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్.. ప్రస్తుతం నటిస్తున్న పాన్ ఇండియా మూవీ పుష్ప విడుదల తేదీ ప్రకటించడంతో ఒక్కసారిగా ఇండస్ట్రీ ఆశ్చర్యపోయింది. పుష్ప నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్ వారితో కలిసి బన్నీ సడన్ గా ప్రకటించడంతో ఇండస్ట్రీలోని మిగతా హీరోలను వేగవంతం చేస్తోంది. ఈ ఏడాది ఆగష్టు 13న అల్లు అర్జున్ పుష్ప విడుదల తేదీని లాక్ చేసేసాడు. ఈ సడన్ సర్ప్రైజ్ చూస్తుంటే టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబును దృష్టిలో పెట్టుకొని ఆ తేదీ ప్రకటించాడని ఇండస్ట్రీ వర్గాలలో వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం మహేష్ నటిస్తున్న చిత్రం సర్కారు వారి పాట. ఈ సినిమాను మహేష్ బాబు మొదటి నుండి ఆగష్టు ఫస్ట్ వారంలో విడుదల చేయాలనీ భావిస్తున్నాడట. అన్ని అనుకున్నట్లుగా సర్కారు వారి పాట మూవీ గతేడాది నవంబర్ లో ప్రారంభం అయ్యుంటే ఆగష్టు నెలలో రిలీజ్ అని అనుకున్నాడట. అయితే ఇప్పుడు అల్లు అర్జున్ ఆగష్టులో తన సినిమా లాక్ చేయడంతో వేరే ఆప్షన్స్ కనిపించడంలేదని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయినా మహేష్ బాబు జనవరి 25 2021వరకు సర్కారు షూట్ ప్రారంభించలేదు. కాబట్టి ఆగస్టు విడుదలకు మహేష్ సిద్ధం కావడం సాధ్యం కాదు. మహేష్ ఇంకా వేరే ఆప్షన్స్ చూసుకునే లోపల అల్లు అర్జున్ "పుష్ప" విడుదల తేదీ ప్రకటించాడు. ఆ విధంగా మహేష్ లాక్ అయిపోయినట్లు అనిపిస్తుంది. ఇక మహేష్ సర్కారు మూవీని సెప్టెంబర్ నెలలో ఫిక్స్ చేసుకోవాలి లేదంటే వచ్చే ఏడాది సంక్రాంతి అయితే ఇంకా బెటర్ అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఎందుకంటే దసరా ఫెస్టివల్ రిలీజ్ రాజమౌళి ఆర్ఆర్ఆర్ మూవీని ఫిక్స్ చేసాడు. కాబట్టి మహేష్ కు ఛాయన్ లేదనిపిస్తుంది. ఇదివరకు 'అల వైకుంఠపురంలో' మూవీ టైంలో సరిలేరు నీకెవ్వరూ మూవీని ముందే విడుదల చేసి థియేటర్లు దొరకకుండా ఇబ్బందికి గురయ్యాడని గమనించి.. ఈసారి అల్లు అర్జున్ ముందే పుష్పను లాక్ చేసినట్లు సమాచారం. చూడాలి మరి మహేష్ ఇంకో డేట్ ఏదైనా ప్రకటిస్తాడేమో!

# సర్కారు వారి పాట'తో మళ్ళీ సంక్రాంతి బరిలో దిగుతున్న మహేష్..!




సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న తాజా చిత్రం "సర్కారు వారి పాట". పరశురామ్ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ – జీఎమ్బీ ఎంటర్టైన్మెంట్స్ – 14 రీల్స్ ప్లస్ బ్యానర్స్ కలిసి నిర్మిస్తున్నాయి. ఇందులో మహేష్ కి జోడీగా కీర్తి సురేష్ నటించనుంది. ఇప్పటికే విడుదలైన ప్రీ లుక్ పోస్టర్ తో ఈ సినిమాపై ఆసక్తిని కలిగించారు. ఇటీవలే దుబాయ్ లో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. టాలీవుడ్ లో వరుస పెట్టి రిలీజ్ డేట్స్ అనౌన్స్ చేస్తున్న నేపథ్యంలో మహేష్ బాబు కూడా తన 27వ చిత్రం విడుదల అనౌన్స్ మెంట్ ఇచ్చాడు. 'సర్కారు వారి పాట' చిత్రాన్ని 2022 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మహేష్ బాబు ప్రకటించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికరమైన పోస్టర్ ని విడుదల చేసారు. ఇందులో మహేష్ చేతిలో తాళాలు పట్టుకుని నిలబడి ఉన్నాడు. ఇకపోతే మహేష్ గత చిత్రం 'సరిలేరు నీకెవ్వరు' కూడా సంక్రాంతి బరిలో దిగి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి సంక్రాంతికి సందడి చేయనున్నాడు. కాగా ఈ చిత్రం బ్యాంక్ స్కాములు – ఆర్థిక నేరగాళ్ల కథతో టార్గెట్ ఉంటుందని తెలుస్తోంది. థమన్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి మధే సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నాడు. ఏ ఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా.. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్ గా వర్క్ చేయనున్నారు.






# సాయి పల్లవి మరోసారి మైమరపించడం ఖాయం




ప్రేమమ్ సినిమాతో ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ సాయి పల్లవి తెలుగులో టాప్ హీరోయిన్ గా దూసుకు పోతుంది. సాదారణంగా టాప్ హీరోయిన్స్ కేవలం గ్లామర్ పాత్రలకు మాత్రమే ఓకే చెప్తారు. కాని సాయి పల్లవి మాత్రం అలా కాకుండా పాత్రకు ప్రాముఖ్యత ఉన్న సినిమాలకు ఓకే చెప్తూ వెళ్తుంది. త్వరలో సాయి పల్లవి రానాతో కలిసి నటించిన విరాట పర్వం సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే సాయి పల్లవి లుక్ ను విడుదల చేసిన విరాట పర్వం యూనిట్ సభ్యులు సినిమాపై అంచనాలు మరింతగా పెంచేందుకు సాయి పల్లవి మరో పోస్టర్ ను విడుదల చేశారు. ఈ ఫొటోలో సాయి పల్లవి సింపుల్ గా లంగా ఓణి వేసుకుని సైకిల్ తొక్కుకుంటూ వస్తుంది. సాయి పల్లవి లుక్ చూస్తుంటే మరో సారి ఫిదా సినిమాలో భానుమతి మాదిరిగా మైమరపించడం ఖాయం అనిపిస్తుంది. ఫిదాసినిమా వచ్చిఇన్నాళ్లు అయినా కూడా ఇంకా సాయి పల్లవి పాత్రను ప్రేక్షకులు గుర్తు చేసుకుంటున్నారు. ఆ పాత్రను మరిపించే విధంగా ఈ సినిమాలో సాయి పల్లవి పాత్ర ఉంటుందని ఈ ఫొటో ను చూస్తుంటే అనిపిస్తుంది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు మరియు ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సాయి పల్లవి ఈ సినిమాతో పాటు ఇంకా పలు సినిమాల్లో కూడా నటిస్తుంది. వెబ్ సిరీస్ లపై కూడా ఈమె ఆసక్తి చూపిస్తోంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989